


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 27, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## మునుగోడు చైతన్యవంతమైన ప్రాంతం

# ధన బేహార్ల నుండి కాపాడుకుందాం

- ఫ్లోరైడ్ బాధను పాగొట్టాం
- శివన్నగూడెం ప్రాజెక్ట్‌కు నీళ్లు తెస్తాం
- 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేసింది శూన్యం
- డబ్బు, మద్యంతో రోజుకో పార్టీ మారే వారికి బుద్ధి చెప్పండి
- ఉద్యమనాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ వాక్యాలు

**మునుగోడు అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మునుగోడు రాజకీయ చైతన్యం ఉన్న ప్రాంతం. కమ్యూనిస్ట్ జెండాలు ఎగిరిన ప్రాంతం. మీ చైతన్యం మూగపోవద్దు, పూటకో పార్టీ మార్చే బేహార్లు మునుగోడును ఏమైనా చేస్తారు. ఎవరినైనా ముంచుతారు. వాళ్లకు నియమం, సిద్ధాంతం, నిబద్ధత లేదని నిన్న ఒక పార్టీ, మొన్న ఒక పార్టీ రేపు మరో పార్టీ అంటూ కేవలం డబ్బు, మద్యంతో ప్రజలను కొనగలుగుతామనే అహంకారంతో పార్టీ మారుతున్న ధన బేహార్ల నుండి మునుగోడును కాపాడాలని ప్రజ ఆశీర్వాద సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమాగంగా ఓట్లు వేయొద్దని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

2లో...

## సామాజిక మాధ్యమాలలో వచ్చే అంశాలను పరిశీలించాలి :

కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



16

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన భరోసా

విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



16

# ఎన్నికల వేళ చేరికల గోల



## పార్టీల్లో పాత కొత్త నేతల మధ్య కోల్డ్‌వార్



**హుజూర్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే నేటి తరుణంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో ఫిరాయింపులు, చేరికల జోరు కొనసాగుతుంది. ఈ రెండు పార్టీలు హోరా హోరీగా ఇతర పార్టీలకు చెందిన వారిని, తటస్థులను కొత్తగా తమ పార్టీలో చేర్చుకొని ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పోటీ రాజకీయాలు గత కొన్ని రోజులుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతున్నాయి. దీంతో నియోజకవర్గ రాజకీయాలు బాగా వేడెక్కాయి. నియోజక వర్గంలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమం గత కొన్ని రోజులుగా ఊపందుకుంది. తమ పార్టీలోకి వస్తే తాయిలాలు ఇస్తామంటూ ఈ రెండు పార్టీలకు చెందిన పోటీ చేసే అభ్యర్థులు నియోజకవర్గంలోని ఇతర పార్టీలకు చెందిన వారితోపాటు ప్రత్యర్థి పార్టీలో ఎలాగైనా చీలిక తెచ్చి వారిని తమవైపుకు తిప్పుకోవడానికి బేరసారాలు చేస్తున్నట్లు ఇటీవల జరుగుతున్న పార్టీ ఫిరాయింపులతో తేట తెల్లమవుతుంది.

2లో...

## కోదాడ అభివృద్ధిలో కాదు

# అవినీతిలో ఫస్ట్

బొల్లం అవినీతిని ఉత్తమ్ దంపతులే ఎందుకు ప్రశ్నించాలి

భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలంగి రాజు



9

# ఎన్నికల వేళ చేరికల గోల

మొదటి పేజీ తరువాయి

గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరినా జడ్పిటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, సింగిల్ విండో చైర్మన్లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు తిరిగి కాంగ్రెస్ బాట పట్టడం గత కొన్ని రోజులుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కనప డుతుంది. వాస్తవంగా పార్టీ మారుతున్నవారు తమ పార్టీలో నియంతృత్వం ఎక్కువైంది. తమను పట్టించుకోవడం లేదు అని ప్రకటనలు ఇస్తున్నా పార్టీల మార్పు వెనుక పెద్ద మొత్తంలో ముడుపులు, అభివృద్ధి నిధులు ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో నియోజకవర్గంలో ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎప్పుడు ఎ వరు పార్టీ మారతారో అనే టెన్షన్ రెండు పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులలో ఉంది. ఇక్కడ ఎవరికి వారు ఎదుటి పార్టీని చీల్చి బలహీనపరిస్తే అ సెంబ్లీ ఎన్నికల్లో తేలిగ్గా గెలవడం జరుగుతుందని భావిస్తూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. ఇందులో అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యేగా ఒకరుంటే మరొకరు ఎంపిగా పదవులు ఉండటంతో ఇరువురు నేతలు తమ పార్టీలోకి వస్తే నిధులు, కొంత రొక్కం ఇస్తామంటూ ఆశచూపుతూ వారిని తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు నియోజకవర్గంలో ఊహాగానాలు చక్కర్లు కొడుతునా న్నయి. ఒకప్పుడు ఉన్న రాజకీయ విలువలు ఇప్పుడు లేవని, ప్రస్తుత రాజకీయాల్లో డబ్బు, పలుకుబడి, మద్యం వంటివి ఎక్కువ ప్రభావాన్ని చూపెడుతున్నాయని నాటితరం సీనియర్ నేతలు ప్రస్తుత రాజకీయాల పట్ల ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ జరిగే పరిస్థితి ఇక్కడ ఎక్కువగా ఉన్నట్లు తెలుసో ్తంది. అక్రమ మద్యం, డబ్బు పంపిణీ, సరఫరా జరగకుండా చెక్‌పోస్టులు, కట్టుదిట్టమైన చర య్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల, పోలీస్ అధికారులు చెపుతున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతునా న్నయి.

**- పార్టీల్లో పాత కొత్త నేతల మధ్య కోల్డ్‌వార్...**

ఇదిలా ఉంటే రెండు పార్టీల్లో ఇతర పార్టీల నేతల చేరికల వల్ల ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీలో కొనసాగుతున్న కిందిస్థాయి రెండవ తరం నేతలు ఆందోళన చెందుతున్నట్లు తెలిసు ్తంది. ఇతర పార్టీల నుండి వచ్చే నేతలకు కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రధాన నేతలు ప్రాధాన్యం ఇస్తుండటంతో ఆ నేతలు అసంతృప్తికి లోనవుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తూ ప్రత్యర్థి పార్టీల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీని కాపాడుకున్న తమకు సొంత పార్టీల్లో వివక్షత ఉండటం తట్టుకోలేకపోతున్నారు. చాలా గ్రామాల్లో పోటీ రాజకీయాలు చేసిన గ్రామస్థాయి నేతలు ఒక్కసారిగా ఒక్కటి కాలేక సతమతమవుతున్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పాత నేతలకు మధ్య సమన్వయం కుదిర్చే నాయకులు లేకపోవడం ప్రధాన పోటీ అభ్యర్థులు ఎన్నికల ఒత్తిడిలో ఉండటం ఇరు పార్టీల నేతల్లో అయోమయం నెలకొంది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఇలా ఉన్న నేతలు కలిసి ఇరు పార్టీల అభ్యర్థుల గెలుపుకు ఎలా కృషి చేస్తారో అన్నది అంతు వీడని ప్రశ్నగా మిగిలింది.

## మునుగోడు చైతన్యవంతమైన ప్రాంతం.. ధన బేహార్ల నుండి కాపాడుకుందాం..



మొదటి పేజీ తరువాయి

గతంలో కాంగ్రెస్ పార్టీ 50, 60 సంవత్సరాలు పాలించి ఇక్కడ ప్రజలు నడుములు వంగిపోయి చచ్చిపోయేదాకా చూశారు తప్ప ఫ్లోరైడ్ నివారణ చేయలేదన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న కూడా ఇక్కడ ఉద్యమకారులు అంశాల స్వామిని తీసుకువెళ్లి టేబుల్ మీదపడేసిన కనీసం నివారణ దొరకలే. నల్లగొండ జిల్లా పడుతున్న బాధలనుచూసి ఏమాయనే నల్లగొండ, ఏడుపే గుండె నిండా అని ఒకనాడు ఫ్లోరైడ్ బాధతో నేనేపాట రాసినన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాతే ఫ్లోరైడ్ గోస పూర్తిగా ఏ విధంగా పోయిందో ప్రజలకు తెలుసన్నారు. 24 ఏళ్ల కింద మేము ఉద్యమానికి బయలుదేరిన రోజు ఆనాడు మాతో ఎవరు లేరు. పిడికెడు మందిమే ఉన్నాము. మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆనాటి నుంచి ఈనాటి వరకు ఉద్యమంలో నా వెంటే ఉన్నారు. ఉద్యమంలో జైలు జీవితం అనుభవించారు. మడమ తిప్పకుండా పోరాటం చేస్తున్న విషయం మీకు తెలిసిందే. ఆనాడు ఎక్కడెక్కడో ఉన్నోళ్లు యావల బూట్లు మోసినోళ్లు ఇయాల ఛాలెంజ్ చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి 10 సంవత్సరాలు అయిన సందర్భంలో ఎన్నికలు వస్తే 24 ఏళ్లనాడు పత్తాలేనోడు నాడు కరెంటు లేక ఇబ్బందులు పడ్డనాడు, పంటలు ఎండిపోయినాడు, ఎవడు పట్టించుకోలేదు. కెసిఆర్‌ను దమ్ముందా గాంధీ బొమ్మకాడికి వస్తావా నాపై పోటీ చేస్తావా అని ఛాలెంజ్‌లు చేస్తున్నారు. ఒక్కసారి ఆలోచన చేయండి తెలంగాణ ఉద్యమంలో ఎవరు మనతోనే ఉన్నారో ఎవరు మనతో లేరో మీరు కళ్లారా చూశారు. రాజకీయంలో ఎవరైతే డబ్బు, మద్యం తో పని చేసే వాళ్లు ఉంటారో వాళ్లకు బుద్ధి చెప్పకపోతే ప్రజలు ఓడిపోతారు. అందుకే ధన బేహార్లను ఓడించాలని ప్రజలకు మనవి చేశారు. పైసలు వస్తాయి పోతాయి పెద్ద సమస్య కాదని, ప్రజలకు డెవలప్‌మెంట్, సాగు, తాగునీరు కావాలన్నారు. యావత్ భారతదేశంలో 24 గంటలు కరెంటు ఇచ్చే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమే అన్నారు. కర్నాటకలో నిన్నగాక మొన్న ఏ విధంగా వాగ్ధానం కాంగ్రెస్ చేసిందో ప్రజలను ఏవిధంగా మోసం చేసిందో ఒక్కసారి గమనించాలన్నారు. కర్నాటక రైతులు రోడ్ల వెంట ధరా న్నలు చేస్తున్నారని అన్నారు. ఓటు మన భవిష్యత్‌ను తలరాతను మారుస్తుందన్నారు. ఎలక్షన్ల కోసం ఆదరా బాదరాగా అడ్డమైన అబద్దాలు చెప్పడం లేదని, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టిందో మీకు తెలుసనా న్నరు. 100 రూపాయలు ఉన్న పింఛన్ వెయ్యి రూపాయలు చేశానని ఆర్థిక పరిస్థితి బాగుంది అదే పింఛన్ రూ.3వేల చేశానన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.5 వేల పించన్ ఇస్తానని, రాష్ట్రంలో 93 లక్షల రేషన్‌కార్డులకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. 3కోట్ల టన్నుల ధాన్యం పండిస్తాం కాబట్టి రేషన్ కార్డులున్న ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందిస్తానన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి డిండి ప్రాజెక్ట్ ద్వారా శివన్నగూడెం ప్రాజెక్ట్‌కు నీళ్లు తెస్తామన్నారు. మునుగోడు కరువు ప్రాంతం కాబట్టే అన్నిపనులు పూర్తి చేసి సుమారు 2లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చే బాధ్యత నాదన్నారు. అవకాశం ఉంటే మరోకసారి మునుగోడుకు వస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా పనిచేశానని, ఉద్యమకాలంలో మునుగోడు నియోజకవర్గ ం కలియ తిరుగుతున్న రోజుల్లో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న వారినిచూసి చలించిపోయి కన్నీళ్లు పెట్టుకున్నానన్నారు. చౌటుప్పల్‌లో ఫ్లోరిన్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీళ్లు అందించి సమస్య పరిష్కరించామన్నారు. కరువు ప్రాంతమైన మునుగోడు రైతులకు సాగు నీరందించాలని రూ.2 వేలకోట్లతో ప్రాజెక్టలను ప్రారంభించామన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు పెట్టారన్నారు. 2018 ఎన్నికల్లో డబ్బు సంచితో దిగి కొంతమంది చెప్పిన మాటలు విని ఒక మోసపూరిత వ్యక్తికి ఓటువేసి మునుగోడు ప్రజలు మోసపోయారన్నారు. రెవిన్యూ డివిజన్, వందపడకల ఆస్పత్రి, గురుకులపాఠశాల, బంజారా భవన్, సోలిపురం బ్రిడ్జి మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేశామన్నారు. కారును గెలిపియండి కారునిండా నిధులు తెస్తాం అని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారన్నారు. నేడు ప్రతి గల్లీ సిసి రోడ్లుతో సస్యశ్యామలం అయిందన్నారు. తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామికి రూ. కోటి నిధులు తెచ్చి అబివృద్ధి చేశానని, నా కంఠంలో ప్రాణం ఉండగా..మునుగోడు అభివృద్ధి కోసమే పోరాడుతానన్నారు.

**మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ...**

మునుగోడు అభ ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించండి. మునుగోడు ప్రాజెక్టలు పూర్తి చేస్తాం. లక్ష 50వేల ఎకరాలకు నీరందిస్తామన్నారు. ఆరు నెలల్లో రూ.570 కోట్ల నిధులుతెచ్చి మునుగోడు అభివృది ్దకి తోడ్పడ్డామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాడని, మళ్లీ కర్నాటకల వేల కోట్ల రూపాయల కాంట్రాక్టల ఒప్పందం జరిగిందని, అందుకు బిజెపికి రాజీనామా చేసిందన్నారు. మన గడ ్డమీద పుట్టిన బిడ్డగా మరోసారి అవకాశం కల్పించండి మీ రుణం తీర్చుకుంటాడని ఆన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరెకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, వేంరెడ్డి నర్సింహారెడ్డి, సందీప్‌రెడ్డి, పల్లె రవికుమార్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జెల్లా మార్కండేయ, మునగల నారాయణరావు, బండ పురుషోత్తంరెడ్డి, కరా న్నటి స్వామియాదవ్, దాడి శ్రీనివాసరెడ్డి, భవనం శ్రీనివాసరెడ్డి, పొలగోని సైదులు, కర్నాటి వెంకటేశం, జాజుల అంజయ ్య, ఏనుగుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, మెండు మోహన్‌రెడ్డి, అన్నపర్తి శేఖర్, గుర్రం వెంకటరెడ్డి, యత్తపు మధు, దంటు జగదీశ్వర్, తోకల చంద్రకళ, ఇడం రోజా, తోకల వెంకన్న, కత్తుల లక్ష్మయ్య, బొడ్డు నాగరాజుగౌడ్, పగిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో పని చేసిందెవరో గుర్తించండి

**ప్రతి కార్యకర్త మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాలి**

**కాంగ్రెస్ గ్యారెంటీ లేని స్కీములను ప్రజలు నమ్మొద్దు**

**జడ్పీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే చిరుమర్తి**



**కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అన్నివర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాల ద్వారా నకిరేకల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు పట్టం కట్టాలని జడ్పీ చైర్మన్ బండా నరేందర్ఎడ్డి, షీప్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్‌యాదవ్‌లు అన్నారు. గురువారం వారు కట్టంగూర్ మండలంలో నకిరేకల్ ఎమ్మెల్యే,బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా ఆయనతో కలిసి మండలంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మండలలోని కలిమెర, పరడ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు, అలాంటి నాయకుడిని ప్రజలు మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు షాకిచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామిలను ప్రజలు నమ్మవద్దన్నారు, కాంగ్రెస్ హాయంలో 60ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. మరోసారి రాష్ట్రంలోను,నకిరేకల్‌లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయ మన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తికి పరడలోని ఎరుకల కులస్తు లు తమ అల్లికల బుట్టను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి సివిల్ సర్వీస్ పోటీ పరీక్షల పుస్తకాల వితరణ



**చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గత 18 ఏళ్లుగా పలువురు యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రానికి అదే గ్రామానికి చెందిన మిద్దెల శ్యాం కమల దంపతులు సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలకు సంబంధించిన 54 రకాల పుస్తకాలను గురువారం గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అందజేశారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పుస్తకాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. పుస్తకాలు అందించి సహకరించిన దాతను అభినందించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి స్వచ్ఛంద గ్రంథాలయాలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. మరికొంత మంది దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక సభ్యులు వెల్లంకి పురుషోత్తమాచారి, సభ్యులు అంతటి శివలింగం, శివశెట్టి శివప్రసాద్, గోపగొని శ్రీనివాస్, మండలోజు శ్రీనివాస్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26:**
ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ బీఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ అన్నారు. గురువారం తిరుమలగిరి మాజీ ఎంపీపీ అనుముల ఏడు కొండలు, గుర్రంపోడు మండలం శాకాజిపురం గ్రామానికి చెందిన పలు వురు కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పార్టీలను వీడి బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఅర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీలో చేరిన వారిలో అందుగుల రవి, అందుగుల హరికృష్ణ, అందుగుల వెంకటయ్య, మారేపల్లి కొండలు, బడిపాక వెంకన్న, పాల్వాయి నగేష్ తదితరులు చేరగా కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిరిసతీష్, బీఅర్ఎస్ నాయకులు పొలగొని బుచ్చయ్య, అమరవాది ఇస్తారి, గునబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
ఉద్యోగానికి వెళుతూ తిరిగిరాని లోకాలకు చేరి కుటుంబానికి తీవ్ర శోకాన్ని మిగిల్చిన దుర్ఘటన గురు వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా అనుముల మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన అలవాల వినయ్ (19) తండ్రి సైదులు చౌటుప్పల్ నందు గల దివీస్ కంపెనీ యందు టెక్నిషియన్‌గా పని చేస్తున్నాడు.గురువారం ఉదయం యధావిధిగా కంపెనీకి వెళుతూ మండలంలోని ఎ.పి.లింగోటం ఫ్లైఓవర్ పైనుండి వెళుతుండగా టిఎస్30బిక్యూ0565 నెంబుగల వ్యాను డ్రైవర్ నిర్లక్ష్యంతో అజాగ్రత్తగా వ్యాన్‌ను రోడ్డుపై ఆపగా వ్యాన్‌ను వెనుకనుండి ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమై అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుని తండ్రి సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



# ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీలు: కుందూరు జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26:**
ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీం ‘రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఅర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఅర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫల మైందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్ అనారోగ్యంతో చికిత్స చేయించుతొని రాగా మహేష్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులను పరామర్శించిన నోముల భగత్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ సంకల్ప అస్పత్రిలో చికిత్స పొందుతున్న అనుముల మండలం శ్రీనాధపురం గ్రామానికి చెందిన బొమ్మన బోయిన కుమార్, మద్దెల శ్రీనివాస్‌లను బీఅర్ఎస్ సాగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ పరామర్శించారు. ఈసందర్భంగా డాక్టర్లతో అరోగ్య విషయాలను అడిగి తెలుసుతొని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. అయన వెంట సర్పంచ్ బొప్పెన విజయ్‌కుమార్, అడెపు యాదయ్య, పాల్వాయి లింగయ్య, కొండా ఏడుకొండలు, పెరుమాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బూత్ కమిటీల ఎన్నికలో పాల్గొన్న బొక్క జైపాల్‌రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**




బీబీనగర్ మండలంలోని పెద్దపలుగు తండా, రావిపహాడ్ తండా, రావిపహాడ్, నీల తండా, చోకుల తండా, రాంసింగ్ తండా, అన్నంపట్ల, గొల్లగూడెం, మగ్దూం పల్లి గ్రామాల్లో గ్రామ కన్వీనర్, వార్డు కన్వీనర్, సోషల్ మీడియా బూత్ కమిటీల ఎన్నికలను గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిధిగా రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం నిరంతరం పాటుపడాలన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి భారీ మెజార్టీతో గెలుపుకు పాటుడపాలన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న విషయాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి కొంతం లింగయ్యగౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్‌గౌడ్, కొంతం భాస్కర్‌గౌడ్, సర్పంచులు ఆవుర్ల పద్మ శ్రీశైలం యాదవ్, బానోతు బుచ్చల నాయక్, బానోతు మహేష్‌బాబు, నునావత్ శ్రీను నాయక్, గుండెబోయిన రమేష్ యాదవ్, పిష్క లక్ష్మీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచు ఒగ్గు పాండు, పర్వతం కృష్ణ యాదవ్, కందాడి దేవేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, పర్వతం శ్రీశైలం, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులున్నారు.

# బిజెపిలో భారీ చేరికలు

**బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు గురువారం గూడూరు నారాయణరెడ్డి సమక్షంలో జాగృతి రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచు నర్సిరెడ్డి, ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గూడూరు జైపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, విద్యా సంస్థల అధిపతి రాజశేఖర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, తుపాకి రాజు, బాషబోయిన భాస్కర్, విజయ్, ప్రవీణ్, తుపాకి జహంగీర్, మహేష్, బాషబోయిన ప్రకాష్, ప్రసన్న, కృష్ణారెడ్డి, బోయపల్లి రామకృష్ణారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి తదితరులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, గూడూరు శక్తి కేంద్ర ఇంచార్జీ బోయపల్లి గోపాల్‌రెడ్డి, ముష్కె సత్యనారాయణరెడ్డి, బంద్రాల అశోక్, గూడూరు బాల్‌రెడ్డి తదితరులున్నారు.

# మోడీ నాయకత్వంను కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రజలు మోడీ నాయకత్వంను కోరుకుంటున్నారని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. గురువారం బిజెపి ముఖ్య నాయకులు సమావేశమై రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షించారు. మునుగోడులో బిజెపిని దెబ్బతీయడం కోసం రాజగోపాల్‌రెడ్డి కుట్ర పన్నారని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ది చెబుతా మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సూరెపల్లి శివాజీ, ఆత్కూరి గిరి, వంగరి రఘు, బచ్చనగోని దేవేందర్, కొన్‌రెడ్డి నర్సింహా, లక్ష్మీనారాయణ, వెంకటాచారి, జగత్‌కుమార్, జక్కర్తి భిక్షం, రాజు, శ్రీను, రాజు, యాదగిరి, మంజునాధరెడ్డి, ప్రవీణ్‌కుమార్, దేవిరెడ్డి జంగారెడ్డి, సురిగి సురేష్, మారసాని సాయి, నరేష్, సైదులు, పాలకూర సాయి తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**గుర్రంపోడ్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**
గుర్రంపోడ్ మండలం శాఖాజిపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నేడు కాంగ్రెస్ పార్టీని వీడి హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానించి గులాబీ కండువాలు కప్పారు. పార్టీలో చేరిన వారు వార్డు మెంబర్స్ అందుగుల రవి, అందుగుల హరికృష్ణ, కార్యకర్తలు అందుగుల వెంకటయ్య, మారేపల్లి కొండల్, బుడిపక వెంకన్న, పాల్వాయి నగేష్, వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గిరి సతీష్,బిఆర్ఎస్ నాయకులు పోలగొని బుచ్చయ్య, అమరవాది ఇస్తారి, గునబోయిన జనార్ధన్,మరియు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# మాదిగల విశ్వరూప బహిరంగ సభను జయప్రదం చేయండి

**వెంకటేశ్వర్లు**

మునగాల, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):

మహజననేత మందకృష్ణమాదిగ నాయకత్వంలో వచ్చేనెల 18న హైదరాబాద్‌లో లక్షలాదిమంది మాదిగలతో ఎస్సీ వర్గీకరణ సాధనకై జరిగి మాదిగల విశ్వరూప బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను 25/10/2023 మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పత్తి వెంకటేశ్వర్లు స్వగ్రామం సూర్యాపేట జిల్లా మునగాల మండలం విజయరాఘవపురం మాదిగ వాడలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మాదిగ, మాదగ ఉపకులాల 29 సం, చిరకాల స్వప్నం అయిన ఎస్సీ వర్గీకరణ సాధించుకొనుటకు హైదాబాద్ లో జరిగే విశ్వరూప బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొనేలా మాదిగ పల్లెలో ప్రచారం చేస్తూ యావత్ మాదిగ జాతిని సిద్ధం చేస్తున్నా మన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో పాటు మిగిలిన పార్టీలు కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రం 10వ వార్డు పిల్లలమర్రిలో జరిగే ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా సన్నాహక



సదస్సుకు రదయాత్ర ద్వారా మందకృష్ణ మాదిగ విచ్చేయడం జరుగుతున్నది కాబట్టి నియోజవకర్గం నుండి పెద్ద ఎత్తున మాదిగలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్‌మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య మండల అధ్యక్షులు పచ్చిగొల్ల శ్రీకాంత్, మాదిగ ఉద్యగుల సమైక్య నాయ కులు శోబన్‌బాబు, లింగయ్య, బన్ను, గ్రామ పెద్దలు కత్తి బుచ్చిరాములు, శ్రీను, లింగమ్మ, లచ్చయ్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరామపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

మునగాల, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని వెంకటరాంపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ జిల్లెపల్లి వీరబాబు జిల్లపల్లి నరేష్‌లు కోదాడ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని దళిత బంధిస్తామని డబల్‌బెడ్ రూమ్ కట్టిస్తామని మాయమాటలు చెప్పి దళితులను మోసం చేసిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే ఐదు లక్షలతో డబల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మహిళలకు ప్రతినెల 2500 రైతులకు రుణమాఫీ వంటి గ్యారెంటీ





పథకాలను అమలు చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొలివెట్టి బుచ్చి పాపయ్య, మండల కార్యదర్శి కీత రమేస్, మైలర్ శెట్టి నరేస్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిక


నడిగూడెం, అక్టోబర్ 26 (ప్రభాతవార్త



మండలకేంద్రమైన నడిగూడెంకు చెందిన పలువురు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్‌ని అధికారంలోకి తీసు కొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కోదాడలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించా లన్నారు. సంక్షేమ పథకాలను పేదలకు అందజేసిన ఘనత ముఖ్య మంత్రి కెసిఆర్‌కి దక్కిందన్నారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలన్ని గ్రామాల్లో విస్తృతం ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, చంద్రయ్య, ఉపేందర్, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభను విజయవంతం చేయాలి

నడిగూడెం, అక్టోబర్ 26 (ప్రభాతవార్త



మండలకేంద్రమైన నడిగూడెంలో గురువారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కోదాడలో గులాబిజెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేయాలని నాయకులు కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, కార్యదర్శి కాసాని సతీష్‌లు మాట్లాడుతూ ఈనెల 29న ముఖ్యమంత్రి కెసిఆర్ సభ కోదాడలో నిర్వహించనున్నందున పెద్దఎత్తున్న పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజనేయులు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు న్యాయం చేయాలి

## -రజక సంఘాల నాయకులు

చింతపల్లి (ప్రభాతవార్త):

చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామంలోని శివ మాజి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని 65కుటుంబాల రజకులందరూ సమావేశమై గ్రామంలో రజకుల కులదైవమైన శ్రీ మడేలు మాచిదేవ గుడి నిర్మాణం చేయాలని మరియు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సంఘం సభ్యులందరూ కలిసి నిర్ణయించుకున్నారు. గ్రామంలో చాకలి వృత్తికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ప్రభుత్వం ద్వారా వచ్చే ఏ పథకాలు కూడా రజకులకు అందడం లేదని వాపోయారు. ఇట్టి విషయంలో గ్రామ పెద్దల సహాయ, సహకారంతో గుడి నిర్మాణం, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలు రజకులకు అందేలా కుల వృత్తులకు న్యాయం చేకూరేలా కలిసి కట్టుగా వుండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల సాగర్, భూతరాజు యాదయ్య, పగిళ్ల కొండల్, ఐతరాజు సత్యనారాయణ, పళ్ళ వెంకటేశ్వర్లు, భూతరాజు గణేష్, ఐతరాజు యాదయ్య, భూతరాజు యాదయ్య, పగిళ్ల యాదగిరి, పళ్ళ లక్ష్మయ్య, పగిళ్ల వెంకటయ్య, భూతరాజు సైదులు, భూతరాజు వెంకటయ్య, పగిళ్ల మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# అన్నదాన కార్యక్రమం

మునగాల, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ముకుందాపురంలోని ఇందిరా అనాథ వృదా శ్రమంలో గురువారం ఎంవైసీసీ మునగాల యూత్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెప్టెన్ జానిబాబా మాట్లాడుతూ అనాథల ఆకలి తీర్చడం చాలా ఆనందంగా ఉందని చెప్పి ఇతరులు కూడా ముందుకు వచ్చి అన్నదానాలు చేయాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఇటికాల జానుసుందర్, పంది జాను, జిల్లా జాను, ఎస్‌కే షబ్బీర్, బండారు రామకృష్ణ, జిల్లా తిరపయ్య, నెమ్మాది వెంకట్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అమరగాని కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

చిలుకూరు, అక్టోబర్ 26 (ప్రభాతవార్త ;





మండలంలోని రామాపురంలో చిలుకూరు మండల బి,ఆర్,ఎస్ కార్యవర్గసభ్యుడు అమరగాని కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ గౌడ రాష్ట్ర అధ్యక్షుడు కొండిన్య గౌడ సంఘం అధ్యక్షుడు కె,ఎల్, ఎన్ ప్రసాద్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సుమారు 200 మంది అనుచరులతో గురువారం కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు,మండల కమిటీసభ్యులు హనుమంతరావు, సర్పంచ్ మీసాల గ ంగ లింగయ్య, రాయబారపు వెంకట్, హస్నా పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**చిలుకూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త ;** రైతు బంధును నిలిపివేయ్యాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఈసీకి పిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బారాసా పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దర్నా నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొండా సైదయ్య, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, కొడారు రాంబాబు, బెల్లంకొండ నాగయ్య, అల్లి ఉపేందర్, షేక్ పాషా, అంబాల రాంబాబు, రఫీ, కాశయ్య, నరసయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక

అనంతగిరి, ప్రభాతవార్త :

అనంతగిరి మండలం చన్నుపల్లి గ్రామం నుండి టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ముస్కు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 12 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఒట్టే వీరస్వామి, సోమిరెడ్డి వెంకటరెడ్డి, సోమిరెడ్డి నర్సిరెడ్డి, తోటమళ్ళ భద్రయ్య, అమ్మనబోయిన నాగయ్య, కట్టబోయిన సైదులు, మద్ది రవీందర్ రెడ్డి, రామిని ప్రభాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉత్తమ్ దిష్టిబొమ్మ దగ్ధం

అనంతగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత 9సంత్సరాల నుండి రైతులకు ఇస్తున్న రైతు బంధు పథకాన్ని ఆపమని ఎన్నికల కమీషన్‌కు చేసిన విన్నపానికి నిరసనగా గురువారం అనంతగిరి మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ విగ్రహం ముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ మాట్లాడుతూ..ఉత్తమ్ అనైతిక వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, స్థానిక సర్పంచువేనేపల్లి వెంకటేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు చిలకమాడి విశ్వేశ్వరరావు, హనుమంతు, వెంకటేశ్వర్లు, బాణోతు శరణ్ నాయక్, లక్ష్మాల వెంకటప్పయ్య వివిధ గ్రామాల సర్పంచుల గ్రామశాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భాగంగా తుర్కపల్లి మండలం మల్కాపూర్, బిలియా నాయక్ తండ, బద్దూ తండా గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను కార్డు గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సున్నాల రఘు, మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంకని వెంకటేష్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ ఒంకార్‌గౌడ్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ పొంగల కిష్టయ్య, ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిషోర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల కేంద్రం నుంచి లక్ష్మీదేవి కాల్వ గ్రామం వరకు రూ.7కోట్ల11లక్షలతో చేపట్టిన పంచాయితీరాజ్ బీటీ రోడ్డు విస్తరణ పనులను గురువారం పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయల మాట్లాడుతూ..పూర్తిగా ధ్వంసమైన 6.9కిలో మీటర్ల బీటీ రోడ్డు, కల్వర్టుల పునర్నిర్మాణానికి దండిగా నిధులు ఇచ్చిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతూ లక్ష్మీదేవి కాల్వ బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలు మాఆనుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉపేంద్ర రమేష్, మాజీ సర్పంచ్ చంద్రకళ, గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న నాయకులు అబ్బయ్య, వీరయ్య, నాగయ్య, మధు, బిక్షయ్య, రాములు, గీత, శైలజ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



రైతు బంధును ఆపేయ్యమని ఈసీకి ఫిర్యాదు చెయ్యడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని, కాంగ్రెస్ చర్యలపై ప్రజలు ఉద్యమించి, తిరగబడాలని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను నిలదీయండని ఎంపీపీ చింత కవిత రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ తీరు ఉచిత విద్యుత్, పెన్షన్లు, మిషన్ భగీరథ కూడా ఆపేలా ఉందని కేసిఆర్ పథకాలు ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీకు తెలంగాణ మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుగుతున్నారని భయం పెట్టుకుంది అన్నారు. కర్ణాటకలో ఏకంగా కరెంట్ కోసం సబ్ స్టేషన్‌లో మొసళ్ల వదిలే దుస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎక్కడా కేసిఆర్ పథకాలు లేవన్నారు. ఇక్కడ కేసిఆర్ పథకాలు ఆపేస్తే దేశంలో ఎక్కడా పంచాయితీ ఉండదని కుట్ర జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం పనిచేసే పార్టీని ప్రజలు గుర్తించాలి అన్నారు. ఈసీ కి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనించాలని ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీని, సీఎం కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోదడ నియోజక వర్గంలో నిత్యం ప్రజల మధ్యన ఉండే ప్రజానాయకుడు మల్లన్నకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, శంకర శెట్టి కోటేశ్వరరావు, జమ్ముల మూడి నారాయణ రావు, కందరబోయిన వల్లాద్రి, షేక్ ఉద్దండు, పాముల మస్తాన్, దొంగల లక్ష్మీనారాయణ, పోట్ల విజయశ్రీ, కిరణ్, లచ్చి రెడ్డి, బాధవత్ బాబురావు, రామాంజ నేయులు, జిల్లా బోసుబాబు, గోపి, అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆత్మగౌరవం కాపాడేందుకు బీఎస్పీ కృషి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



కోదాడలో బహుజన ఆత్మగౌరవం కోసం బీఎస్పీ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిలుట్ల శ్రీనివాస్ కోరారు. గురువారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజకవర్గంలో బహుజన ఓట్లతో ఇప్పటివరకు అగ్ర కులాల నాయకులు పెత్తనం చెలాయించారన్నారు. గత ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా వున్న మల్లయ్య యాదవ్‌ని గెలిపిస్తే ఆయన బహుజనులను అణగదొక్కారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన చందర్‌రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ బహుజనులను ద్వితీయ శ్రేణి నాయకులుగా కూడా ఎదగనీయకుండా చేశారని అన్నారు. నియోజకవర్గంలో మద్యం సిండికేట్, ఇసుక దందా, క్లబ్బులు సంస్కృతిని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెడితే, దానిని ఎమ్మెల్యే మల్లయ్య యదావ్ కొనసాగించడమే కాక మట్టి దందా, గంజాయి దందాలను ఎమ్మెల్యే ప్రోత్స హించాడని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరితో వ్యవహరిస్తూ, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు విలువ లేకుండా చేసున్నదని అన్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటికి ఎంఎల్ఏనే కారణమన్నారు. తాను ప్రజా సేవకుడిగా వుండేందుకు రాజకీయాలలోకి వచ్చినట్లు తెలిపారు. గతంలో ఇతర పార్టీలలో పనిచేసిన తనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. బహుజనులు, మైనారిటీల ఓట్లతో కోదాడలో బిఎస్పీ జెండా ఎగుర వేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్‌కు ఓటర్లు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ మానిఫెస్టోను విడుదతల చేసారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బీఎస్పీ నాయకులు కంభంపాటి శ్రావణ్ కుమార్, సాలే చంటి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



ఈనెల 29వ తేదీన కోదాడలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొననున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యుడు మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు కేసిఆర్, ప్రతిపక్షల రోగం కుదిర్చే నాయకుడు కేసిఆర్ అన్నారు. కాంగ్రెస్ బిజెపిలు అధికారం కోసం పుట్టిన పార్టీలని పేద ప్రజలకు అండదండగా ఉన్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. 60ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ నైజం. ఆ పార్టీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేష్ ప్రసాద్, వెంపటి మధుసూదన్, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, మేదర లలిత, ఒంటిపులి రమా శ్రీనివాస్, పందిరి రాజశేఖర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న జరిగే ప్రజా ఆశీర్వాద సభకు తరలిరండి

అనంతగిరి, ప్రభాతవార్త :



కోదాడలో ఈనెల 29న నిర్వహించే ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని అనంతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిందన్నారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి పార్టీ కార్యకర్త సైనికుడిలా పనిచేసే ఎమ్మెల్యే గెలుపునకై కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ప్రతి నాయకుడు కార్యకర్త అవగాహన కల్పించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని తప్పనిసరిగా కెసిఆర్ అమలు చేసి చూపిస్తారన్నారు. ఇద్దరు ముగ్గురు నాయకులు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి వచ్చిన నష్టమేమి లేదని, ప్రజలలో పార్టీ బలంగా ఉందని, వారి ఓటు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కి అని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా రకరకాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తుందని, వాటిని ప్రజలు సైతం పట్టించుకోవడంలేదని ప్రజలకు ఏ ప్రభుత్వం అభివృద్ధి చేసిందో ఏ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందో వారికి స్పష్టంగా తెలుసని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. కోదాడలో జరగబోయే ప్రజా ఆశీర్వాద భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

## పాదూరి శ్రీనివాస్‌రెడ్డి ఎంపిటిసి పల్లె ఎల్లయ్య

తిప్పర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుండి పేదల పెన్నిధి, నల్లగొండ అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తిప్పర్తి మండలంలోని మామిడాలలో దేవా లయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీ లక్ష్యంగా గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాపలగూడెం,గోదారిగూడెం గ్రామాలలో గడప గడపకు ప్రచారం నిర్వ హించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ గడప గడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. తొమ్మిదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో కనీసం పేదవాడికి ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు. ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలను నాశనం చేశారు. దళిత బంధు పథకాన్నిబిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి అర్హులైన పేదలను మోసం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో కోమటిరెడ్డి హాయంలో చేసిన అభివృద్ధియే నేటికి కనిపిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామంలో పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. బిఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మకండన్నారు. మన బ్రతుకులు మార్చే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి అవకాశం ఇవ్వండి.ఈకార్యక్రమంలో మామిడాల సర్పంచ్ నాగరాణి, అంబేద్కర్, పిచ్చిరెడ్డి గోనె కరుణాకర్, కుమ్మరి కిరణ్,కందుల సైదులు, శంకర్, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఆపద మొక్కులు మొక్కే కాంగ్రెస్‌ను నమ్మొద్దు : చిరుమర్తి

కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త
ఎన్నికల వేళ గ్రామాల్లో ప్రజలను మభ్యపెట్టే ఆపద మొక్కులు మొక్కే కాంగ్రెస్ పార్టీ వాళ్లను ప్రజలు నమ్మవద్దని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఈదులూరు, పరడలో జరిగిన ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి ఇండ్లలోని గడపగడపకు ప్రత్యేక్షంగా వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టి, కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన చిరుమర్తికి మహిళలు తిలకం దిద్ది మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చిరుమర్తి మాట్లాడుతూ 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఏమి చేయలేదని, కానీ ఇప్పుడు ఎన్నికలు రాగానే గ్రామాల్లో ప్రజలు దగ్గరకు వచ్చి లేని పోని హామీలు చెప్పి, ఆపద మొక్కులు మొక్కుతున్నారని, వాళ్ళ మాయమాటలకు లొంగకుండా కాంగ్రెస్ వాళ్లను తరిమి కొట్టాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెన్షన్ 200, గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు, త్రాగునీరు, సాగునీరు. ఎరువులు లేక రైతులు ఆత్మహత్యలు ఉండేవని, దళిత కాలనీలో ఎలాంటి మౌలిక వసతులు లేక అల్లాడి పోయే పరిస్థితి ఉండేదని చేశారు. కెసిఆర్ పాలన కాలంలో సాగు, త్రాగునీరు, ప్రాజెక్టులు, 24 గంటల కరెంటు, ఎరువులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, పెన్షన్స్, దళిత బంధు, రైతుబంధు, రైతుభీమా, బిసిబంధు, గురుకు లాలు, మెడికల్ కాలేజీలు, నెలకొల్పి ప్రగతిపథంలో దూసుకు పోతుందన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వచ్చే 5 సంవత్స రాలు కడుపులో పెట్టి చూసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్య క్షులు ఊట్కూరి ఏడుకొండలు, బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గాజుల బుచ్చమ్మ, ఎంపిటిసిలు బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, తవిడబోయిన భవాణీ, నకిరెకంటి నర్సింహా, ఇప్పలపల్లి శ్రీను, ముప్పిడి యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరు పథకాలు బూటకాలే

## కర్ణాటకరైతుల గోసే ఇందుకు నిదర్శనం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త
తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరాతో రైతులు ఎంతో సుఖసంతోషాలతో వ్యవసాయాన్ని ఆనందంగా చేసుకుంటున్నారు కానీ కర్ణాటకలో రైతులు తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఇదే కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రక టించిన ఆరు పథకాలు వట్టి బూటకాలేనని, రైతుని రాజుగా బిఆర్ఎస్ చేస్తుంటే రైతులను రోడ్డు పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎవ్వరికీ మేలు చేయదని అన్నారు.రైతులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విజ్ఞతతో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకుని అభివృద్ధికే ఓటు వేయాలని అన్నారు.ప్రతి ఊరిలో, ప్రతి వాడలో సిసి రోడ్లు వేయించి ఎక్కడా కూడా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసిన ఘనత కేసీఆర్‌దేనని ఆయననే మళ్ళీ ముఖ్యమంత్రిగా ఆదరించి అభిమానించాలని వారు కోరారు. కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్, బత్తుల అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు , నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పథకాల ప్రచారం

## జైవీర్‌రెడ్డి గెలుపు తథ్యం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒర్సు నరసింహారావు

నాగార్జునసాగర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జైవీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని నాగార్జునసాగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒర్సు నరసింహారావు అన్నారు. గురువారం పైలాన్ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ పథకాలను గడప గడపకు ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరిలో కాంగ్రెస్ నాయకులు తిరుపతి వెంకటేశ్వర్లు, దేరంగుల కృష్ణ, అంజమ్మ, రమణమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి, ఆలేరును సిపిఐకి కేటాయించాలి

## సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర కలిగి ఉన్నదని ఈ ప్రాంతంలో ఆరుట్ల కమాలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసి కమ్యూనిస్టు కంచుకోటగా మారినదని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. గురువారం రాజాపేటలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లా నల్లగొండ జిల్లాలో ఎన్నో పోరాటాలు చేసిన పురిటిగడ్డ అందులో ఆలేరు విప్లవాల ఖిల్లా అన్నారు. 50 ఏళ్ల క్రితంగా ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమాలాదేవి ఎమ్మెల్యేగా పని చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు అన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతానికి ఎన్నో పోరాటాలు చేస్తూ సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గోదా శ్రీరాములు సిపిఐ పార్టీ నుంచి ఆలేరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేయాలని కోరారు. సిపిఐ పార్టీలో నల్లగొండ జిల్లా కార్యదర్శి సభ్యునిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ సెక్రటరీగా, ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత యాదాద్రి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. అనేక పోరాటాలు చేస్తున్నాడు. కానీ రాష్ట్ర పార్టీ నాయకులు ఎన్నికల సందర్భంలో ఆలేరులో బలంగా ఉన్న సిపిఐ పార్టీని మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదిరితే సిపిఐ పార్టీకి కేటాయించే టికెట్లలో భువనగిరి, ఆలేరును సిపిఐకి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆలేరును ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించింది కాబట్టి గోదా శ్రీరాములను భువనగిరి నుండి బరిలో దించాలని పార్టీ అదినాయకులను కోరారు. ఎప్పుడు పొత్తుల సందర్భంగా గతంలో ఎన్నోసార్లు ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చాము, ఇప్పుడు ఈ పొత్తుల్లో జిల్లాల్లో ఒకచోట కచ్చితంగా ఇవ్వాలని రాజాపేట మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు.

## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):

రైతు బంధు పథకం కింద డబ్బులు ఇవ్వడం ఆపాలని ఎన్నికల కమీషన్‌కు కాంగ్రెస్ పార్టీ పిర్యాదు చేయడంపై పార్టీ దిష్టిబొమ్మను గురువారం బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయంగా రైతుబంధు, రుణమాఫీ, రైతు అకాల మరణం చెందితే రైతు భీమాతో రైతు కుటుంబానికి భరోసా కల్పించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని అన్నారు. ఐటి మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం పట్టణంలోని స్థానిక కనకదుర్గమ్మ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కొలను వెంకటేశం, మర్రి రాంరెడ్డి, కొలను సతీష్, పొన్నం



లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, గోదుమ గడ్డ జలందర్‌రెడ్డి, జమానుల శ్రీనివాస్‌రెడ్డి, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ఉన్నారు.

## ఎంజియు విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రాణించాలని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి కాంక్షించారు. గురువారం విశ్వవిద్యాలయంలో 2023-2024 విద్యా సంవత్సర స్పోర్ట్స్ క్యాలెండర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజియు విద్యార్థులకు అన్ని క్రీడా సౌకర్యాలను కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నదని వీటిని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 20 కేటగిరీల్లో పురుషులకు 19, మహిళలకు 15 మొత్తం 34 అంశాలలో పోటీలు నిర్వహించి అంతర కళాశాల, అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక చేయ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, ఈసీ సభ్యులు ఆకుల రవి,



స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డా॥జి. ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కె.అరుణప్రియ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా॥మద్దిలేటి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రో॥డా॥మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీవేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం

చిట్యాల రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త

చిట్యాల మండలం వట్టిమర్తిలోని శ్రీవేణుగోపాల స్వామి షష్ఠాదశమ వార్షిక కళ్యాణమహోత్సవం నేటి నుండి రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయని ఆలయ ఛైర్మన్ నర్రా మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు అక్కినేపల్లి భీష్మాచారి ఆధ్వర్యంలో నేడు నిత్యపూజలతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేడు (27వ తేదీ శుక్రవారం) శ్రీవిశ్వకేరాధన, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతిస్థాపన, యజ్ఞం, హోమము, నవ కళాశాభిషేకం, అలంకార దివ్యదర్శనం, మాధ్యాహ్నిక ఆరాధనతో పాటు ప్రత్యేకంగా ఆంజనేయస్వామికి అభిషేకం, సింధూర లేపనం, ఆకుపూజలు, సాయంత్రం ప్రధాన ఆలయములో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, సాయం ఆరాధన దివ్య ప్రబంధ పారాయణం, శ్రీ సుదర్శన శతకహవనము, మూలమంత్ర



మూర్తిమంత్ర, పంచసూక్త హోమము నివేదన, మంగళ శాసనము, చాత్తుర తీర్థప్రసాదగోష్ఠి నిర్వహించనున్నారు. ఈ నెల 28 శనివారం రోజున నిత్య పూజలు, శ్రీకృష్ణయాగము, పూర్ణాహుతి, స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం అనంతరం వడిబియ్యం పోయుట, అన్నదానం, స్వామి వారి ఊరేగింపు తర్వాత పవళింపు సేవలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో కోరారు.

## కాంగ్రెస్‌లోకి పీఏసిఎస్ మాజీ ఛైర్మన్ అంతటి శ్రీనివాస్

చిట్యాలరూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పీఏసిఎస్ మాజీ ఛైర్మన్ అంతటి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు ఆయనకు మూడు రంగుల కండువా కప్పి పార్టీలోకి స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పోకల దేవదాసు, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, గుడిపాటి లక్ష్మీనర్సింహ, బండ కిష్టయ్య, బండ అంజయ్య, పంతంగి రంగారావు, శివశెట్టి గౌరయ్య, కాటం వెంకటేశం, వరకాంతం అంజిరెడ్డి, దోర్నాల రామచంద్రం, నమ్ముల కిరణ్, బుస్సు మధుసూదన్, గార్లపాటి చంద్రశేఖర్, ఆవుల యాదయ్య, చెరుకు స్వామి, అన్నెబోయిన రమేష్, రాచకొండ మల్లేష్, దొంతరబోయిన శ్రీకాంత్, బుస్సు శ్రీనివాస్, మిద్దెల మధు, చెరుకు వెంకటేష్, కాసర్ల రాజు, జిల్లా వెంకటేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

నకిరేకల్‌లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో భారీ చేరికలు

నకిరేకల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త

నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ బాదిని వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, బక్కయ్య, సైదులు, అనిల్, సత్యనారాయణ, నర్సింహ, లింగయ్య, ప్రమీల, మాణమ్మ, సురేష్, మహేష్, అంజయ్య, మల్లేష్, వెంకన్న, లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్, భారత్, భార్గవ్, సైదులు, జానకిరాములు, సాయి, శివ, శంకర్, సైదులు, శ్రీను, దనమూర్తి, యశోద, ప్రభాకర్, రాజు, జానయ్య, యాదయ్య, నరేష్, సత్తనారాయణ, అంజయ్య, పావయ్య, చంద్రయ్య, మహేష్ లకు కాంగ్రెస్ పార్టీ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వీరేశం ప్రమాదవ శాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెలమకంటి వెంకన్నని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, అభిమానులు, పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

కేతేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన వంగూరి జగన్, వంగూరి సుధాకర్, జిల్లా లింగయ్య, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, బండపాలెం రామాలయం ఛైర్మన్ మారం మీనారెడ్డి, నకిరేకంటి సందీప్, నకిరేకంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెం, పెద్ద పలుగుతండా, జంపల్లి, రాముని గుండ్లతండా, ఎర్రబెల్లి తండా, అన్నంపట్ల గ్రామాల్లో ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సునిల్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్, సంఘం సిసిలు శ్రీలత, మల్లేశం, నర్మద తదితరులున్నారు.

## ఆశీర్వదించండి బెజ్జంకి భావి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

-ఆలేరు నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య

మోటకొండూర్ ప్రభాతవార్త:



ప్రజలు ఆశీర్వదించి ఆలేరు ఎమ్మెల్యేగ గెలిపించండి బెజ్జంకి బావి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండలంలోని చాడ గ్రామపంచాయితీ మదిరే బెజ్జంకి బావి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండను మరింత అభివృద్ధి చేస్తా



## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్

**పెద్దఅడిశర్లపల్లి, అక్టోంబర్26,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిస్తే దేవరకొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు.గురువారం నాడు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నంభపురం, పెద్దగట్టు, పెద్దగుమ్మడం, చింతల్‌తండా, నక్కల పెంటతండా, పుట్టంగండి, వద్దిపట్ల, పడమటి తండా, మల్లాపురం, ఎర్రగుంటతండా, అజ్మాపురం గ్రామాలలో ఎమ్మెల్యే రవిందర్‌కుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిందర్ కుమార్ మాట్లాడుతూ ఎకెబిఆర్, పెద్దగట్టు లిఫ్టులతో మండలం సస్యశ్యామలం కావడం జరుగుతుందని అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికార ంలోకి వస్తే స్కామ్‌లు తప్ప, స్కీములు ఏమి ఉండవన్నారు, ఆయనకు ప్రజలు, కార్యకర్తలు కోలాటాలతో గిరిజన నృత్యాలతో మహిళలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు, తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు, అలాంటి నాయకుడిని ప్రజలు మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు షాకిచ్చింద న్నారు, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దు అని ఆయన అన్నారు, కాంగ్రెస్ హాయంలో 60ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిందని అన్నారు బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు, మరోసారి రాష్ట్రంలోను దేవరకొండ నియోజకవర్గంలోను బీఆర్ఎస్ పార్టీ జెండ ఎగరడం ఖాయం అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సి ంహ్మా, కోదండపుర ం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, బీఆర్ఎస్ రా ష్ట్ర నాయకులు భీల్యానాయక్, జిల్లా నాయకులు ముత్యంరావు, ముచ్చర్ల శ్రీకాంత్, పాల్వాయి రంగారెడ్డి, తేరా మణిపాల్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు శీలం శేఖర్‌రెడ్డి, నరేందర్, ఎంపిటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులపై ఎక్సైజ్ దాడులు

## 92 లీటర్ల లిక్కర్, 112 లీటర్ల బీర్లు స్వాధీనం



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నియోజకవర్గవ్యాప్తంగా పలు గ్రామాల్లో హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ ్బంది, డిటిఎఫ్ సూర్యాపేట, ఎన్‌ఫోర్ ్స మెంట్ నల్ల సంయుక్తంగా గురువారం బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి 27 కేసులు నమోదు చేయడంతోపాటు 21 మందిని అరెస్ట్ చేసి వారి వద ్ద నుండి 92 లీటర్ల లిక ్కర్, 112 లీటర్ల బీర్లను స్వాధీనపరుచుకున్నట్లు ఎక్సై ్జ్ సిఐ నాగార్జు ్జనరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేది నుండి నేటి వరకు 52 సారా కేసులు నమోదు చేయడంతోపాటు 15 వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 389 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి 16,200ల బెల్లం వాష్ ధ్వంసం చేసి 36 మంది వ్యక్తు ్తలను అరెస్ట్ చేశామన్నారు. పోలీస్ శాఖతో కలిసి ప్రతిరోజు తండాల్లో దాడులు నిర్వహిస్తున ్నట్లు తెలిపారు.

# ప్రచారాన్ని ఉధృతం చేసిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

## బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు



**భువనగిరి, ప్రభాతవార్త :** ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారాన్ని ఇతర పార్టీ భువనగిరి అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నియోజకవర్గంలో ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టి రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దిన టీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరుతూ భువనగిరి బీఆర్ఎష్ అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రజలకు వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి పట్టణంలో భువనగిరి మండలం, బీబీనగర్, భూధాన్‌పోచంపల్లి వలిగొండ మండలాల్లో ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే భార్య వనిత శేఖర్‌రెడ్డి, కూతురు శ్వేతారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో కలిసి వేరు వేరు మండలాల్లో తిరుగుతూ ఓటర్లను తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి గ్రామంలో ప్రచారానికి వెళ్ళిన ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు ప్రజల నుండి మంచి ఆదరణ మద్దతు లభిస్తుంది. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిద గ్రామాల గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. కోనూరు గ్రామంలో 50 మంది తాపీ కార్మికులు ఇతర పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే చేతులమీదుగా బీఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పుకున్నారు. ఎమ్మెల్యే పైళ్ళ వనిత శేఖర్‌రెడ్డి అనంతరం గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరిగి పార్టీ ఎన్నికల కారుగుర్తు పత్రాలను పంఇపనీ చేసి ఓట్లు అడిగారు. మహిళ నుండి మంచి స్పందన లభించింది. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసి వారి అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెడతారని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వీ.కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, యూత్ జిల్లా నాయకుడు, జడల ఏసీల్‌గౌడ్, జడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీపీ టీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వలిగొండలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

## కుంభం అనిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**భువనగిరి, ప్రభాతవార్త :** బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. వలిగొండ మండల బీఆర్ఎస్ పార్టీకు చెందిన వలిగొండ మాజీ సర్పంచ్‌లు పబ్బు ఉపేందర్‌బోస్ గురువారం భువనగిరిలోని వైఎస్సా ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన 500ల మంది కార్యకర్తలు, నాయకులు, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందకికి కుంభం అనిల్‌కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు వెలివర్తి మాజీ సర్పంచ్ మల్లం శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ అనుచరులతో కాంగ్రెస్‌లో చేరగా వారిని పార్టీలోకి కండువా కప్పి స్వాగతించారు. పార్టీ బలం రోజురోజుకు పెరుగుతుందని, ఇది శుభ సంకేతమని, అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ శ్రేణులను కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈ సారి భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, ఈ విషయంలో తనకు పూర్తి నమ్మకముందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కార్యాచరణ సిద్ధం చేసి కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని ఓడించి కుటుంబపాలనకు స్వస్తి పలకాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కట్టంగూర్ బిఆర్ఎస్‌లో చేరికలు

**కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన చిక్కుల లింగస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నుండి 100 యువకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మధు, కిరణ్, సతీష్, మనోజ్, సతీష్. నవీన్, వెంకటేష్, ప్రవీణ్, విజయ్, ఉదయ్, రాజు, ఈశ్వర్, పోడిచేటిసందీప్, శివ,ఉపేందర్, పవన్, శ్రీకాంత్, మధు, నగేష్, శివాజీ, యన్‌టిఆర్.సురేష్.సైదులు, మధు, మల్లి, రఘు, సతీష్.వేణు, కాంట్రాజ్, విజయ్, రమేష్ .ఉమేష్. విజయ్. గోపి. సందీప్. కూపర్. శ్రవణ్.సురేష్.మారి రాజు.అంజి. చెరుకు శివ. మల్లేష్. నాగరాజు, విజయ్ కొంపెల్లీ, వీరమల్ల సురేష్,రమేష్ ఉన్నారు.



# హైస్కూల్‌ను తనిఖీ చేసిన డిఈఓ తనిఖీ



**కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త** జిల్లా విద్యాశాఖాధికారి బి.బిక్షపతి గురువారం మండలకేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.నాగయ్య, హెచ్‌ఎం అంజయ్య, గఫూర్ తదితరులు ఉన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 4వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్లచెరువు

స్థానిక శ్రీవెంకటేశ్వర కస్తూరి ఫంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన మండలస్థాయి బూత్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లా డుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.4 వేలకోట్లతో అన్ని గ్రామాల్లో, పట్టణాలలో వివిధ అభివృద్ధి పనులను చేశామని వివరించారు. భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా పని చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు, మేనిఫెస్టో, ఇంటింటికి వివరించాలని కోరారు. హుజూర్‌నగర్‌లో ఈనెల 31వ తేదీన జరుగు ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఇంకా అనేక ముఖ్యులు పాల్గొంటారని, ప్రతి మండలం నుండి 15వేల మంది పాల్గొనాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన 100 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలతో సత్కరించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జల్లేపల్లి వెంకటేశ్వర్లు, సూరిశెట్టి బసవయ్య, పందిళ్లపల్లి శంకరరెడ్డి, బుసా లక్ష్మీశ్రీనివాసరావు, షేక్ ఇమ్రాన్, ముడెం రామలింగారెడ్డి, బోగాల బాల వెంకటరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కూన్‌రెడ్డి శ్రీనివాసరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మ్యానిఫెస్టో గడపగడపకు తీసుకుని వెళ్లాలి: ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మునగాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త: నియోజకవర్గంలో హత్యా రాజకీయాలు ప్రోత్సహించింది ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని అందరికీ తెలుసు అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఈ నెల 29వ కోదాడలో తలపెట్టిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని బుధవారం మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం రైస్ మిల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను సుదీర్ఘంగా ప్రజల మధ్య ఉంటున్నట్లు తెలిపారు. తాను గెలిచాక కోదాడ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. చేసిన అభివృద్ధిని వివరించారు. పార్టీ వెనుపోటు దారులంతా ఒకటైనారు. ఆ బ్యాక్‌కి అధినేత వేనేపల్లి చంద్రరావు అని తెలిపారు. తల్లిపాలు తాగి తల్లి రొమ్ము గుద్దిన చందంగా ఉన్నది వేనేపల్లి చందర్‌రావు పార్టీ మారటం అని అన్నారు. ఈ ముసలితనానికి చందర్‌రావు పార్టీ మారి సంబరపడుతూ ఉంటే ముసలి తనాకి దసరా పండుగ వలే ఉన్నదని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలుస్తానని దీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మాస్త్రం



అయిన మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకొనిపోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు నీటి మూటలు తప్ప మరి ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సహకార సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సీతారాములు, ఉడుం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ భరోసా పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



మోత్కూరు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన భరోసా పథకాలే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మోత్కూరు మండలం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముష్పట్ల, పకబండ, రాగిబావి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి నేటి వరకు అట్టడుగు బలహీన వర్గాలకు, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాడని అలాంటి ముఖ్యమంత్రికి మూడవసారి అవకాశం ఇస్తే కేసిఆర్ ఇచ్చిన భరోసా పథకాలన్ని పేద ప్రజలకు అందించి వారి సంక్షేం కోసం మరింతగా పాటుపడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటలకు కూడా వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేరని రాష్ట్ర ప్రజల పట్ల ఒక అభిప్రాయానికి రాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 49,797 ఆసరా పెన్షన్‌లు 93 వేల మందికి రైతులకు రైతుబంధు, 11 వందల మందికి రైతులకు రూ.3200ల చొప్పున రైతు భీమా కట్టిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కే.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టుల కోసమే పనిచేస్తున్నారు తప్ప జిల్లా ప్రజల సంక్షేమం కోసం ఏ మాత్రం పట్టదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అమ్ముకుంటారని ఎద్దేవా చేశారు. రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చి రైతు జీవితాల్లో వెలుగులు నింపిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మూడవ సారి ప్రజలు పట్టం కట్టి తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, జడ్పీటీసీ గొరిపల్లి శారద సంతోష్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పుష్పాక లక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, రైతు బంధు అధ్యక్షుడు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొండసోములు, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొనతం యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు పైల దయాకర్‌రెడ్డి, మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి రైతు బంధు సమితి జిల్లా సభ్యులు జంగ శ్రీను, దబ్బేటి శైలజ, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, కట్ట ఇంద్రజ్యోతి, గ్రామశాఖ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



కోదాడ అభివృద్ధిలో కాదు

# అవినీతిలో ఫస్ట్

-బొల్లం అవినీతిని ఉత్తమ్ దంపతులే ఎందుకు ప్రశ్నించాలి

-భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెలంగి రాజు



కోదాడ రూరల్ ప్రభాతవార్త : కోదాడద నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిందని కోదాడలో అభివృద్ధి కంటే స్థానిక ఎమ్మెల్యే చేసిన అవినీతి ఫస్ట్‌ప్లేస్‌లో ఉందని, కోదాడలో జరిగిన అవినీతిని ఉత్తమ్ దంపతులు ఎందుకు ప్రశ్నించలేదనా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేలంగి రాజు ప్రశ్నించారు. గురువారం కోదాడ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ నాయకురాలు నూనే సులోచన గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కోదాడ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేసిన దళిత బంధు పథకం పూర్తిగా అవినీతిమయమైందని ఓట్ల కోసం స్థానిక ఎమ్మెల్యే నివసించడానికి వసతులు లేని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ సంక్షేమ పథకాలు ఎన్నికల కోసం ఓట్ల కోసం ఏర్పాటు చేసిన తప్ప అభివృద్ధి కాంక్షతో చేసినవి కావని అన్నారు. ప్రభుత్వం అమలుపరిచే పథకాల్లో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికల బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పి కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్చార్జ్ కనగాల నారాయణ మాట్లాడుతూ..ఈనెల 27వ తేదీన సూర్యాపేట పట్టణంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేయాలని అన్నారు. సభకు ముఖ్య అతిథులుగా అమిత్‌షా వస్తున్నారని తెలియజేశారు. కోదాడ నియోజకవర్గం నుండి లక్షమంది కార్యకర్తలను తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లాలో మూడు నియోజకవర్గాలను బిజెపి పార్టీ గెలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భారతీయ జనతా పార్టీ గెలుపుని ఆశిస్తున్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలన అంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, నూకల పద్మావతి, పిచ్చయ్య, చిలుకూరి శ్రీనివాసరావు, మునగాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్..

ఆ పార్టీకి రాజీనామా చేసిన ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాదర్‌రావు



నకిరేకల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త : ఎన్నికల దగ్గరపడుతున్న కొద్ది నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు షాక్‌లమీద షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు గురువారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.తన రాజీనామా లేఖను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపినట్టు స్థానిక విలేకరులకు తెలిపారు.బీఆర్ఎస్‌పార్టీ కోసం నేను, నా భర్త గంగాధర్‌రావు సేవకుల్లా పని చేశామని తాము స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విధానాలతో, వ్యవహారశైలితో విసిగిపోయామని, గుర్తింపు లేనిచోట, ఆత్మాభిమానం చంపుకుని ఉండలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. బిజిఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓర్వలేక పోయారన్నారు. అధికార కార్యక్రమాలకు సైతం ప్రోటోకాల్ పాటించకుండా కక్ష సాధింపు చర్యలు చేయడం.. అధికార పార్టీలో ఎంపిపిగా ఉన్నా ప్రజలకు సేవచేసే అవకాశం ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చారన్నారు. తమ అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకాభిప్రాయం, సంప్రదింపులు లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తాము రాజకీయంగా ఎదగడం ఎమ్మెల్యేకు ఇష్టం లేదన్న విషయం అర్థం అవుతోందని..అధికార పార్టీలో ఉన్నా అవమానాలే ఎదుర్కొనాల్సి వస్తుందని.. ఆత్మ అభిమానాన్ని చంపుకొని ఆ పార్టీలో కొనసాగలేమని అందుకే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నామన్నారు. ఇక నుంచి కేవలం ఎమ్మెల్యే ఓటమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. అయితే ఎంపీపీ దంపతులు శుక్రవారం ఢిల్లీలో రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. ఎంపీపీ దంపతులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పడంతో వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్‌పై ఈ ప్రభావం చూపిస్తుందని

# కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం

రామన్నపేట, అక్టోబరు26 ప్రభాతవార్త

రైతుబంధు సాయం నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దిష్టబొమ్మను బిఆరెస్ మండల నాయకులు స్థానిక సుభాష్ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అద్యక్షులు పోతరాజు సాయికుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఆత్మమత్యను నివారించడానికి, రైతుని రాజును చేయడానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రైతుబంధును నిలిపివేయాని ఫిర్యాదు చేయడం సమంజసం కాదన్నారు. ఈ విషయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో తెలంగాణ సమాజానికి అర్థమైందని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో గొరిగె నర్సింహ, రేఖ యాదయ్య, సాల్వేరు అశోక్, ఎస్.కె చాంద్, ఎం.డి ఆమేర్, జాధ సంతోష్, పొడిచేటి కిషన్, బొడ్డు అల్లయ్య, బాలగోని శివకుమార్, ఇనాయతుల్లాబేగ్, విక్రం, బొలుగుల కృష్ణ, ఈతాకుల రాజు, గోదాసు ప్రవీణ్, కొండె నవీన్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగంలో నైతికతను పాటించాలి

త్రిపురారం,26అక్టోబర్,ప్రభాతవార్త:

ప్రజా స్వామ్య భారతంలో ఎటు అనే వజ్రాయుధంతో నైతిక విలువలతో కూడిన ఓటరుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఆర్‌డిఓ డిపిఎం అరుణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో గురువారం స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నైతిక ఓటరుగా ఉందాం- ప్రజా స్వామ్య స్ఫూర్తిని నింపుదాం,నైతిక ప్రజా స్వామ్యం కోసం పని చేద్దాం" అనే అంశంతో పాటు సి విజిల్ యాప్ గురించి విరించారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల పరిస్థితి, సౌకర్యాల కల్పన, ఓటర్ హెల్ప్‌లైన్ 1950ప్రజా ప్రాతినిధ్యం చట్టం కింద అర్హులైన వారందరూ నూతన ఓటర్లుగా నమోదు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ధూపాటి



భిక్షంరాజు, ఎమ్మార్‌ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఎపిఎం ఎస్ అశోక్ కుమార్,సిసిలు దేవ్‌సింగ్,హేమ,మురళి, మండల సమైఖ్య అధ్యక్షురాలు మంగమ్మ, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు , వివోఏలు,తదితరులు పాల్గొన్నారు.

# మరింత అభివృద్ధి సాధించాలంటే కెసిఆర్‌కే పట్టం కట్టాలి

**-ప్రతి కార్యకర్త మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాలి**

**-బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు**

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి కొనసాగాలంటే..తిరిగి బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని అలగడపం, జాలుబావితండా, రాయినిపాలెం, ముల్కలకాలువల్లో విస్తృతంగా పర్యటించారు. అయా గ్రాయాల్లో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను హామీలతో తెలియపరిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వివిధ పథకాల ద్వారా పల్లెలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాయన్నారు. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్డు నిర్మాణం, మిషన్ భగీరథతో శుద్ధమైన తాగునీరు, మిషన్ కాకతీయతో చెరువులు జలకళ సంతరించుకున్నాయన్నారు. తండాలను గ్రామపంచాయతీగా చేసి స్వయం పాలనలో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. మరింత అభివృద్ధి సాధించాలంటే కెసిఆర్‌కే పట్టం కట్టాలని కోరారు. బూటకపు హామీలతో వస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మద్దన్నారు.ప్రతి కార్యకర్త మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాన్నారు.



ప్రచారం సందర్భంగా గ్రామ గ్రామాన బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. హారతులతో నీరాజనం పలికారు.ప్రతి కార్య ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు రంగారెడ్డి, నూకల హన్మంతరెడ్డి, ప్రధానకార్యదర్శి పిసికె ప్రసాద్, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబు, సర్పంచులు పోలగాని సౌజన్యం, బోగబోయిన రాజుయాదవ్, మద్దెల శ్రీలతవిక్టర్,ఎంపిటిసిలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై చట్టసభల్లో గళం వినిపించే నాయకులను గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించడమే లక్ష్యమని, ప్రజాసమస్యలపై చట్టసభల్లో గళం వినిపించే వామపక్ష ప్రజాతంత్ర వాదులను గెలిపించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రం అధికారంలోకి వచ్చిన బిజెపి నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేనిబారం మోపుతున్నారని అరోపించారు. మతోన్మాదలతో రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. అభివృద్ధి సంక్షేమం పూర్తిగా విస్మరిస్తున్నారని అరోపించారు. ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి



సభ్యులు డబ్బీకార్ మల్లేష్, ఒన్‌టౌన్ కార్యదర్శులు మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, జిల్లా కమిటి సభ్యులు రవినాయక్, వరలక్ష్మి, పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, రాంమూర్తి, సత్యనారాయణరావు, దేశిరాంనాయక్, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, రామచంద్రు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.




# దేవాలయానికి విరాళం అందజేసిన బుసిరెడ్డి

పెద్దవూర, అక్టోబర్ 26 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గేమ్యానాయక్‌తండా గ్రామపరిధిలోని జగరాంతండా నందు కొత్తగా నిర్మించబోయే సేవాలాల్, మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర మ్‌న్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి దేవాలయానికి ఎంతో కొంత నావంతు కృషి చేస్తాను అన్నారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, గేమ్యానాయక్‌తండా సర్పంచ్ నరేష్‌నాయక్, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, ఎన్.మోతిలాల్, ఎన్.హర్చన్, ఎన్.సక్రియానాయక్, ఆర్.మోతిలాల్, ఎన్.అశోక్, ఎన్.మోతిలాల్, ఎన్.లోకేష్, జె.రమేష్‌నాయక్, రమావత్ లక్ష్మణ్‌నాయక్, షేక్ ముస్తాఫ, షేక్ రఫీ, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, పాతనబోయిన కోటయ్య, వెంకటేశ్వర్లు కెవిటి, జగరాంతతండా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్‌గా సలీమ్ నియామకం

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 26 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ చైర్మన్‌గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎంఎ సలీమ్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం మైనార్టీసెల్ రాష్ట్ర చైర్మన్ షేక్ అబ్దుల్ సోహైల్ అందించిన నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్ చేతులమీదుగా అందుకొని మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.చైర్మన్‌గా సలీం నియామకం కావడం పట్ల మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రచారయాత్రలో నిరసన

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



బిఆర్ఎస్ సార్వత్రిక ఎన్నికల ప్రచారం మిర్యాలగూడ నియోజకవర్గంలో ఊపందుకుంది. గురువారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు మండలంలోని అలగడప, జాలుబాయితండా, రాయి నిపా లెం, ముల్కలకాలువ గ్రా మాల్లో ప్రచార యాత్రలో పాల్గొన్నారు. ప్రచారం సందర్భంగా అయా గ్రామాల్లో పలువురు మహిళలు, యువత నిరసన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు అందించడంలో పాలకులు విక్షప చూస్తున్నారని, అనర్హులకు,పార్టీ కార్యర్తలకే అందిస్తున్నట్లు నిలదీశారు. దీంతో బిఆర్ఎస్ నాయకుల, కార్యకర్తలను అడ్డుకున్నారు.

# రైతుబంధును ఆపేయ్యమనడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట

**మోతె, అక్టోబర్ 26, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెం కటే శ్వరరావుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబందును ఆపేయ్యమని ఈసీకి పిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని, కాంగ్రెస్ చర్యలపై ప్రజలు ఉద్యమించి, తిరగబడాలని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయండని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తీరు ఉచిత విద్యుత్, పెన్షన్లు, మిషన్ భగీరథ కూడా ఆపేలా ఉందని కేసీఆర్ పథకాలు ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుతున్నారని భయం పట్టుకుంది అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కేసీఆర్ పథకాలు లేవన్నారు. ఇక్కడ



కేసీఆర్ పథకాలు ఆపేస్తే దేశంలో ఎక్కడా పంచాయితీ ఉండదని కుట్ర జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తే పార్టీని ప్రజలు గుర్తించాలి అన్నారు. ఈసీకి పిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనించాలని ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోదాడ నియో కవర్గంలోని నిత్యం ప్రజల మధ్యన ఉండే ప్రజానాయకుడు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్ల య్యయాదవ్‌కి అండగా నిలవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మిక్కిలినేని సతీస్‌బాబు, నూకల శ్రీనివాస్‌రెడ్డి, దేవుల నాయక్, యూత్ మండల అద్యక్షులు షేక్ జానీ పాషా, ఎంపీటీసీ సంద్ర పద్మ మధుసుదన్, మోతె గ్రామశాఖ అద్యక్షులు ఇండ్ల వెంకటేశం, సోమగాని సోమేస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి

**- కాంగ్రెస్ పార్టీవి అమలుకు నోచుకోని హామీలు**

**- కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగెత్తి పోయారు**

*చింతలపాలెం అక్టోబర్ 26 ప్రభాతవార్త*

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత ్వం అధికారంలోకి రావాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు నిలిపివేయాలని ప్రకటన చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలు, రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదు. 3 గంటల విదు ్యత్ సరిపోతుందన్న టిపిసిసి రేవంత్ మాటలు వింటుంటే రైతుల పట్ల కా ంగ్రెస్ ప్రభుత్వం ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమవుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆపాలనిఉత్తమ్ కుట్ర పన్నడం చాలా బాధాకరం అన్నారు. రైతులంటే ఏ మాత్రం చిత్తశుద్ధి లేని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో ఓటమి పాలు చేసి తరిమికొట్టాలని ప్రజలకు సూచించారు. పదవీ వ్యామోహంతో ఉన్న కాంగ్రెస్ నాయకులు అమలుకు నోచకోని హామీలు ప్రజలకు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇంతకాలం గుర్తుకు రాని ప్రజలు ఎన్నికల సమయం



వచ్చేసరికి ఉత్తమ్‌కు గుర్తు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసుగెత్తి పోయారని వారి హామీలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నిరంతరం ప్రజల మద్యన ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న యువనేత సైదిరెడ్డిని సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. సమావేశంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, ఎంపిటిసి సైదిరెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, మతీన్, మైబెల్లి, శ్రీనివాసరెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల విద్యార్థులకు సాగర్ సిమెంట్ పరిశ్రమ ప్రోత్సాహం

*మఠంపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*



సాగర్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం మండలవా ్యప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ గల విద్యార్థులకు పరిశ్రమ యాజమా న్యం వారు ఆర్థికంగా చేయూతనందించారు. సాగర్ సిమెంట్ పరి శ్రమ వ్యవస్థాపకులు స్వర్గీయ సమ్మిడి వీరారెడ్డి జయంతి సందర్భంగా మండలవ్యాప్తం గా ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి 9 పాఠశాలలకు చెందిన విద్యా ర్థులకు రూ.4 లక్షల 5వేల నగదు ప్రోత్సా హక బహుమతులను పరిశ్రమ అధికారులు పరి శ్రమ ఆవరణలోని ఆడిటోరియంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నానని, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద ్దపీట వేసు ్తన్నామని విద్యార్థులకు ప్రతి సంవత్సరం చదువుల్లో ప్రతిభ చూపిన వారికి ఆర్థికంగా చేయూతనందిస్తూవారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎంవి.రమణమూర్తి, పరిశ్రమ అధికారులు వి.శ్రీనివాసరావు. వి. సుబ్రహ్మణ్యం,సుబ్బారెడ్డి, ఆనందరెడ్డి, భాస్కర్‌రెడ్డిపాల్గొన్నారు.

# వేములపల్లిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*వేములపల్లి, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):*



తెలంగాణ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామరావు పిలుపు మేరకు మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశానుసారం గురువారం వేములపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర ్యంలో మండల కేంద్రంలో తెలంగాణ రాష్ ్ట కాంగ్రెస్ ప్రెసిఎంట్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ ్యక్షుడు నామిరెడ్డి కరుణార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల రైతుబంధు, రుణమాఫీ, బీసీబందు ఇతర సంక్షేమ కార్యక్రమాల నగదు బదిలీ నవంబర్ 2 తరువాత చేయవద్దని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెంట్రల్ ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రైతాంగం పట్ల అనుసరిస్తున ్న నీచమైన క్రూరత్వమైన విధానాన్ని విడనాడనీ పక్షంలో తెలంగాణలో కాంగ్రెస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని వేములపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బెల్ట్‌షాపులపై దాడి, కేసు నమోదు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో బెల్ట్ షాపులో మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జహంగీర్ గురువారం తెలిపారు. పట్టణంలోని లింగగిరి రోడ్డులో యజమాని సీతానగరం రమణయ్య కిరాణషాప్‌లో 16 క్వార్టర్ల మద్యం సీసాలు దొరికాయని వాటి విలువ రూ.3 వేలు ఉంటుందని తెలిపారు. మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# యువతి అదృశ్యం

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలం వేప లసింగారంకు చెందిన సోమవరపు ఇందు (19) కనిపించకుండా పో యిందని తండ్రి సోమవరపు వెంకటాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జహంగీర్ గురువారం తెలిపారు. ఈనెల 23న ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిన ఇందు కనిపించకుండా పోయిందని తండ్రి తెలిపారన్నారు. ఈ విషయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్

*ఆత్మకూర్(యం) ప్రభాతవార్త:*



మండల కేంద్రంతో పాటు మొ రిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో ఏ ర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ అండాలు, ఎంపీడీవో నిరంజన్ వలి, గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏవో శిల్ప, మోత్కూర్ మార్కెట్ సెక్రటరీ ఉమా మహేశ్వరరావు, ఏపిఎం పకీరయ్య, సీసీలు వెంకన్న, భాస్కర్, ఏఈఓ మనిషా, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# దూసుకుపోతున్న బీఆర్ఎస్

## -బలోపేతం దిశగా అడుగులు వేస్తున్న నేతలు

గుండాల, ప్రభాతవార్త :

ఎన్నికల ప్రచార సభలతో ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ దూసుకుపోతున్నట్లు కనిపిస్తుంది. గత 15 రోజులుగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారధ్యంలో విస్తృత పర్యటనలు చేస్తూ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. ఇదిలా ఉంటే టిక్కెట్లు కేటాయించకపోవడంతో బిజేపీ నేతల డైలమాలో ఉన్నారు. గులాబీ దళం దూకుడు పెంచింది. కాగా .. గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 29న ఆలేరులోనిర్వహించనున్న సీఎం కేసిఆర్ ఎన్నికల బహిరంగ సభను విజయవంతం చేయడానికి బీఆర్ఎస్ నేతలు గ్రామగ్రామాన పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను సైతం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో ఎప్పటికప్పుడు సమాలోచనలు జరుపుతూ భారీ మొత్తంలో జనాన్ని సమీకరణ చేసేలా ప్రక్కా ప్రణాళికలతో ముందుకు పోతున్నారు. భారీ ఎత్తున బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ,అభిమానులు తరలివచ్చేలా ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రతిపక్ష పార్టీల నేతల్లో గుబులు పుట్టేలా ఆయా పార్టీల నుండి కీలక నాయకులను బీఆర్ఎస్ పార్టీలో చేర్చేందుకు చేస్తున్న కృషి ఫలిస్తుండడంతో బీఆర్ఎస్ నేతల్లో నయా



జోష్ కనిపిస్తుంది. కాగా స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుతం టీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ఇంటికి వెళ్ళి ఆశీర్వాదం తీసుకున్నారు. దీంతో వైరుధ్యాలను పక్కనపెట్టి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య పార్టీలోని కీనల నాయకులను మరింత కథన రంగంలోకి దూకేందుకు సమయత్తం చేస్తున్నారు. గురువారం నియోజకవర్గం పరిధిలోని మండలాల నుండి భిక్షమయ్యగౌడ్ సారధ్యంలో భారీ సంఖ్యలో ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటివరకు పార్టీల తారతమ్యం లేకుండా రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రుణమాఫీ వంటి ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామాల్లోని రూపురేఖలను మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కంకరణం కట్టుకున్న పథకాల వివరాలను ప్రజలకు చేరువయ్యేందుకు టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

# రాజాపేటలో శతకోటి హరే రామ నామ జపం యజ్ఞం

రాజాపేట ప్రభాతవార్త:

శ్రీరామకృష్ణ సాయి మందిరంలో బుధవారం ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీపాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీరామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోంగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కేండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన నిర్వహించారు. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు మఠంల రమేశ్వర్ దాస్, అర్చకస్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ, నాల్ల శేఖర్, బిర్రు శ్రీను, పెద్ది సంతోష్, ఎక్కల దేవి సోమరాజు దంపతులు,



డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, బెజుగం నాగభూషణం, నంగునూరి రాజు, ఉప్పల రమేష్, తదితరులు వున్నారు. తీర్థ ప్రసాదాఆలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరిగా ఆలయంలో శ్రీభావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పట్టణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు. బుధవారం ఏకాదశి సందర్భగా ఆలయంలోని దేవతామూర్తులకు పూల మాలల అలంకరణ చేశారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు.

# టిక్కెట్ ఎవరికి వచ్చినా పార్టీ కోసం పనిచేయాలి

## మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా సమిష్టిగా పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. పార్టీ టిక్కెట్ వచ్చే అభ్యర్థులు ఎవరైనా అన్ని గ్రూపులను నాయకులను కార్యకర్తలను కలుపుకుని పోయి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నుచ్చు నాగయ్య, ఎన్ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శివకుమార్, ఓబీసీ మండల పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బాలయ్య, అధ్యక్షుడు మచ్చ నర్సింహా, చిన్నం శ్రీను, కొండాపురం గణేష్, గద్దె నర్సింహాగౌడ్, బూబ్బల మీనారెడ్డి, మల్లేష్‌గౌడ్ ఉడతా కార్తీక్, వెకంటేష్, ఆనంద్, దాసరి నర్సింహా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలం పరిధిలోని డి. రాపాక, అడ్డగూడూరు, కోటమర్తి, ధర్మారం, చౌళ్ళ రామారం గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిడిఓ చంద్రమౌళి, ఏపీఎం వెంకటేశ్వర్లుతో కలిసి గురువారం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ రవిందర్, సిసిలు యాదయ్య, ప్రసాద్, ఎంఎస్ అధ్యక్షురాలు అల్లె కల్పన, గ్రామ సమాఖ్యులు అఫిజ, వీరలక్ష్మి, ఎల్లయ్య, జ్యోతి, సజాత, స్వప్న పంచాయితీ కార్యదర్శి కృష్ణ, ఎఈఓ స్వేత, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

## -తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గట్టు నిఖిల్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు బూడిద భిక్షమయ్యగౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా సుమారు 2వేల మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత, మాజీ శాసనసభ్యుడు బూడిద భిక్షమయ్యగౌడ్, అల్ద చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డితో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, ఎంపీపీ, జడ్పీటీసీ సింగిల్ విండో చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు భిక్షమయ్యగౌడ్‌తో పాటు ముఖ్య నాయకులు పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో పబ్బురు సుధాకర్‌గౌడ్, తూకుంట గణేష్, గొల్లపల్లి సురేష్, అల్వాల ప్రశాంత్‌తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు చేరారు.

# పతి గెలుపు కోసం సతి ప్రచారం

## -బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత విస్తృత ప్రచారం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లిలో బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ప్రచారం కొనసాగుతుంది. తన భర్త గెలుపు కోసం ప్రతి గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగిస్తుంది. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేసన్ సౌజన్యంతో అనేక రకాల సేవా కార్యక్రమాలు చేయడంతో ప్రజలు ప్రతి గడపకు ఘనస్వాగతం పలుకుతున్నట్లు బీర్ల అనిత తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్‌లు వాణి భరత్‌గౌడ్, ముఖ్యర్ల మల్లేష్, బిల్లు సరోజ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదవ సంఘం నాయకులు

బొమ్మలరామారం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు గురువారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ శ్రీహరినాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తుంకి మహేష్ న్యాశమైన వెంకటేష్, ముదిరాజ్ శాఖ గ్రామశాఖ అధ్యక్షుడు క్యాషబోయిన కనకరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరామని ఆయన గెలుపుకు అన్ని విధాల సహకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేశా ఆశీర్వదించండి

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన అంజలీపురం గ్రామస్థులు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్ధికి గతంలో ఏ ప్రజా ప్రతినిధి, నాయకుడు చేయని విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాననిచేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంజలిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 9 కుటుంబాల వారు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారులు సరిగా అనేక గ్రామాలకు బిటి రోడు వేసిన ఘనత తమదేనన్నారు. మండలకేంద్రాల్లో, గ్రామాల్లో పాఠశాలలకు ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యవసాయ గోదాంలకు, రైతు వేదికలు, వైకుంఠదామాలు నిర్మించామని తెలిపారు. గ్రామాల్లో కల్పించే



అభివృద్ధిని చూసి ఆలోచనతో గ్రామీణ ప్రజలు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మొగిలి వీరయ్య, అంకాల సీతయ్య, అంకాల వెంకన్న, హుస్సేన్,పుల్లమ్మ, చంద్రారావు, నర్సింహారెడ్డి, మల్లయ్య తదితరులున్నారు.

---

# సూర్యాపేట బిజెపి బహిరంగసభను జయప్రదం చేయండి

## చల్లా శ్రీలతారెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి నాయకురాలు

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

సూర్యాపేటలో నేడు నిర్వహించే బిజెపి బహిరంగసభను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ బిజెపి నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. గురువారం నేరేడుచర్లలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సూర్యాపేటలో నిర్వహించే సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపాల్గొంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అభివృద్ధి పేరిట విధ్వంసం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని చెపుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా 100 బస్సుల్లో ఛలో సూర్యా పేట బిజెపి సభకు ప్రజలను తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేసి రాబోయే ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బిజెపి జెండా ఎగరవే యడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు,



నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు వెంకటరాంరెడ్డి, రమణారెడ్డి, నేరేడుచర్ల మండల బిజెపి అధ్యక్షులు విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ప్రదాన కార్యదర్శి నాగిరెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు వలిగొండ మండలంలో భారీ షాక్

*వలిగొండ, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీకి వలిగొండ మండలం నుండి భారీ షాక్ తగిలింది. వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్, వెల్వర్తి మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్, తుర్కపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణలు తమ తమ అనుచరులతో సుమారు 1500 మందితో వలిగొండ పట్టణం నుండి భారీ ర్యాలీగా వెళ్ళి భువనగిరికి బయలుదేరి రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని మల్లెపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు సుమారు 50 మంది కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా కొంతమంది ముఖ్యులు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ర్యాలీలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, వలిగొండ సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, స్థానిక, మండల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

*కొండమల్లేపల్లి 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడావత్ మంగ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైస్ ఎంపిపి కసార్ల వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలే వారిని ఓడిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బనబోయిన యాదయ్య, శ్రీను, సేవ నాయక్, శివ, నాగేంద్ర, పంగ శివ,శంకర్, పెద్దిరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్




# ఘనంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

*మేళ్ళచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, అభిషేకములు, అన్నప్రసాద వితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మున్సిపాల్టీలోని 3వ వార్డు దినసరి కూలీలుగా పని చేస్తూ అనారోగ్యంతో మరణించిన ఉప్పతల శ్రీహరి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసహాయాన్నివారి కుటుంబ సభ్యులకు గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో పేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. అదేవిధంగా ఉప్పతల శ్రీహరి కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, కడియాల రామకృష్ణ, తేజావత్ సైదులునాయక్, గండు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతబండలో సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో గల చింతబండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సిఎం బ్రేక్‌ఫాస్ట్ గురువారం కాంప్లెక్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బట్టు మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉదయం పూట అందిస్తున్న అల్పాహార పథకం ఎంతో గొప్పదన్నారు. పాఠశాలలో ఉదయం వేళ అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం రాగిజావలు ఆరోగ్యానికి ఎంతో బలవర్ధకమైన ఆహారమన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్య నేర్చుకోవడానికి ఎక్కువ మంది పేద విద్యార్థులు ముందుకొస్తారని అన్నారు. అంతేగాకుండా పాఠశాలలో హాజరు శాతం పెరిగి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు ప్రసాద్, జ్యోత్న, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోటకొండూర్ క్లస్టర్ ఏఈఓ సంధ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నాంచారిపేట, గ్రామంలో వంగపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని మధ్యదాలరీలకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని సమీపంలోనే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లు మద్దతు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది భద్రారెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో చేరావేయాలి



పెన్‌పహాడ్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టోను గడపగడపకు చేరవేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రచారాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఎన్నికల మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ తెలుపు రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల బీమా, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ. 3000 ఆర్థిక సాయం, కేసీఆర్ ఆరోగ్య రక్ష ద్వారా రూ. 15 లక్షలు, ఆసరా పింఛన్ల పెంపు, అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం, రైతుబంధు ఎకరానికి 16,000 రూ. పెంపు, రూ. 400 కే గ్యాస్ సిలిండర్, అగ్రకులాల విద్యార్థులకు ప్రత్యేక గురుకుల భవనాలు, ప్రతి ఒక్కరి గృహలక్ష్మి, మహిళ సమైక్యలకు సొంత భవనాలు లాంటి పద హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించాలని వాటిని పొందాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి, నాయకులు మామిడి అంజయ్య, మామిడి వెంకటయ్య, పొదిల నాగార్జున, కట్ల నాగర్జున, గజ్జెల దర్మారెడ్డి, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీఆర్ఎస్ మానిఫెస్టో అందజేత: ఎంపీపీ నెమ్మాది బిక్షం





పెన్‌పహాడ్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

సూర్యాపేట శాసనసభ్యులు ఉమ్మడి నల్గొండ జిల్లాల అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని భక్తలాపురం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ మానిఫెస్టో కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది బిక్షం ఉదయం 11:16ని, గ్రామంలోని బొడ్రాయి వద్ద పూజల అనంతరం ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగింది. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ నెంబర్ 1 స్థానంలో ఉందని ఎక్కడ లేని సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అమలు పరిచింది సీఎం కేసీఆర్ మాత్రమే కాబట్ట కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని దేశ చరిత్రను తిరగరసిన సీఎం అవుతారని అన్నారు. అదేవిధంగా లింగాల, పెన్‌పహాడ్, గ్రామాల్లో ఎంపీపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీశ్రేణీ పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహం ప్రతిష్ట 23వ వార్షికోత్సవం

ఆలేరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో హైదారాబాద్ వరంగల్ జాతీయ రహదారిలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఈ నెల 29వ తేదీన శనివారం రోజున సాయిబాబా విగ్రహం ప్రతిష్ట 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. కావున బక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా వారి ఆశీస్సులు పొందగలరని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సముద్రాల శ్రీనివాస్, వర్కింగ్ చైర్మన్ కామిటికారి అశోక్, వైస్ చైర్మన్ సముద్రాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు పగడాల రాజేశ్వర్, సముద్రాల శ్రీనివాస్, ఐడియా, పూజారి ప్రీతమ్ దుబే, దేవాలయ సిబ్బంది మల్లేశ్వరి, పావని, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ఆలేరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



ఆశీర్వదించి ఎమ్మెల్యేను చేస్తే అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపిస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో ముందుగా స్థానిక దుర్గామాత దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ పెట్టేందుకు ప్రజలకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఆలేరు ప్రజలకు సేవ చేయడానికి ముందుంటానని, ప్రజల రుణం తీర్చుకునే బీఆర్ఎస్ పెయిల్ అనిఇ నియోజకవర్గాన్ని పట్టించుకున్న అవకాశం ప్రజలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ఎగ్గిడి శ్రీశైలం, కుళ్ల నర్సింహులు, యూత్ అద్యక్షులు లోకేస్, ఎండీ బాబా, కర్రే అజయ్, జహంగీర్, రమేస్, ఆంజనేయులు, వినయ్, ముదిగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



ఆలేరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

ఈ నెల 29న ఆలేరు పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున సీఎం కేసీఆర్ బహిరంగ సభ జరిగే సభాస్థలి, హెలిప్యాడ్ దిగే ప్రదేశాలను వారు స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా అని దేశంలోనే రైతులకు రైతుబందు, రైతుబీమామ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. సంక్షేమం కొనసాగడం కోసం కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అద్యక్షులు కర్రే వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి, శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, కొండల్‌రెడ్డి, రమణారెడ్డి, బిజీని మధు, జూకంటి వెంకటేష్, లక్ష్మీ నర్సయ్య, కందుల వినయ్, తదితరులు పాల్గొన్నారు.




# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 26 ప్రభాతవార్త



బిఅర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు పిలుపు మేరకు మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో గురువారం మిర్యాలగూడలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఅర్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలైన రైతుబంధు, రుణమాఫీ, బిసిబంధు ఇతర సంక్షేమ కార్యక్రమాల నగదు బదిలీ నవంబర్ రెండు తర్వాత చేయవద్దు అంటూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం హేయమైన చర్య అన్నారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాన్ని బిఅర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ చర్యను నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు/(విష్ణు), ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునాచారి, సాధినేని శ్రీనివాస్‌రావు, రహీం, అశోక్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన యడవెల్లి బాదుల్ల(36) సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహిస్తుంటాడు. గురువారం తెల్ల వారుజామున తన యాక్టివాపై ఈదులగూడెం వైపు వెళ్తుండగా నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై వెనుకనుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో బాదుల్ల అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు సంతాపం ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా అసుపత్రికి తరలించిన పోలీసులు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

నూతనకల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి స్థాయిలో విఫలమైందని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తుందని అన్నారు. సమాన్య ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, బాణాల సుదర్శన్‌రెడ్డి, పసుల అశోక్, కిరణ్, జటంగి గణేస్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం కల్పించండి...
## ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తా

**- కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణలో అభివృద్ధి**
**- వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికి 6 గ్యారెంటీలు అందించే బాధ్యత నాదని వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. వేములవాడ రూరల్ గ్రామం హనుమాజీ పేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నక్క వాగు బ్రిడ్జీ నిర్మాణంపై అధికార పార్టీ నాయకులు మోచేతికి బెల్లం పెట్టి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయిస్తానని ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరుస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆశీర్వదించండి అందుబాటులో ఉండి సేవ చేస్తానని భరోసా కల్పించారు. ఒక్క అవకాశం కల్పించండి నియోజక వర్గంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ధీమా వ్యక్తంచేశారు.

**కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...**

కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద సంఖ్యలో చేరికలు జరిగాయి. వివిధ పార్టీల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో చేరారు. అధికార పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగలినట్టు అయ్యింది. పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు



తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీల మేనిఫెస్టోను ఆది శ్రీనివాస్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులా భరణం శ్రీనివాస్, బొల్లారం, హనుమాజీపేట ఎంపిటిసి శ్యామల గోవర్ధన్ రెడ్డి, ఓబిసి అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం, సెల్ అధ్యక్షుడు రొండి రాజు, తిరుపతి రెడ్డి, రమేష్, శంకర్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చిలుక ప్రభాకర్, మల్లేశం, రమణారెడ్డి, అజ్జు భాయ్, వికృతి ఎల్లా గౌడ్, తీగల భూమయ్య గౌడ్, వికృర్తి రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కొమ్ము మహేందర్, శ్రీకాంత్‌లతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తంగళ్ళపల్లిలో ఫ్లాగ్ మార్చ్

**- ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు**
**- డీఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి పద్మ నగర్, బద్దెనపల్లి, జిల్లెల్ల గ్రామాలలో సుమారు 50 మందికి పైగా పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు కవాతు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ కవాతు చేపట్టినట్లు వెల్లడించారు. మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. పోలీంగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పకడ్బందీగా పటిష్టంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటికే నేర చరిత్ర కలిగిన వారిని తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిసే_



వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సదన్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, రాష్ట్ర, కేంద్ర, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**- అనుపురం నుంచి కాంగ్రెస్‌లో చేరిన 50 మంది యువకులు**

వేములవాడ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. అనుపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆది ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అందుబాటులో ఉండే వ్యక్తిని లోకల్ బిడ్డను ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిని కాబట్టి చేతి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు పెళ్లి కనుకయ్య, నాయకులు ఎర్రం రాజు, ఎంపిటిసి బాస రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, కత్తి కనకయ్య, పరుశ రాం తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రచారం...

**- ఆరు గ్యారెంటీలపై ప్రజలకు భరోసా**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతీ ఇంటింటికి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు భరోసా కల్పిస్తూ, బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు రాష్ట్రాన్ని, దేశాన్ని దోచుకుంటున్న విధానాలను తెలియజేడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకున్న తీరును ఎండగట్టడం జరిగిందని అన్నారు. పేద వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి అండగా ఉంటూ కెకె మహేందర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్పి పార్టీని ప్రజలు ఆదరించాలి

**- బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిట్ల భూమేష్**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఎస్పి పార్టీ కార్యాలయాన్ని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిట్ల భూమేష్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్పి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు ఎనగందుల వెంకన్న, అంకని భాను, ప్రేమ్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య రక్తదానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అంతయ్యను ఎస్పీ అఖిల్ మహాజన్, రూరల్ సిఐ సదన్, తంగళ్లపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు అభినందించారు.

# జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**- కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన వేములవాడ టౌన్ సిఐ**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



జిల్లా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో (ఫ్లాగ్ డే) కార్య క్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణం లోని పద్మనాయక పంక్షన్ హాల్‌లో సుమారు 100 మందితో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో వేములవాడ టౌన్ సిఐ పి.కరుణాకర్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# బీఎస్పీ పార్టీ కార్యాలయం ప్రారంభం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



గురువారం ముస్తాబాద్‌లో బీఎస్పీ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ అభ్యర్థి పిట్టల భూమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగడానికే పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభం చేయడం జరిగిందని, బిసి బిడ్డను ముదిరాజ్ కులస్తుడైన తనకు పార్టీ నుంచి టికెట్ రావడంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, బడుగు, బలహీన వర్గాలు ఇకనైనా ఏకతాటిపైకి వచ్చి ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిట్టల భూమేష్ కోరాడు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- జిల్లా సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలి
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు




**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త :** ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెంకట్రావు అన్నారు. గురువారం పట్టణంలోని స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎఫ్‌ఎస్‌టి, సీఎస్‌టి, బిఎస్‌టి, ఎంసిసి టీంలు, పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని జిపిఎస్ పద్ధతి ద్వారా నోడల్ టీంలపై నిరంతర పర వ్యవేక్షణ ఉంటుందని తెలిపారు. చెక్‌పోస్ట్‌లు, జిల్లా సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను స్పందించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, టీంలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులు అధికారులు సమర్ధవంతంగా నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 113 కేసుల్లో రూ.3 కోట్ల 43 లక్షలు సీజ్ చేయడం జరిగిందని, సీజ్ చేసిన నగదుకు సరైన ఆధారాలు చూపి జిల్లా గ్రీవెన్స్ కమిటి ద్వారా 77 కేసుల్లో రూ.1 కోటి 74 లక్షలు తిరిగి అందజేయడం జరిగిందన్నారు. జిల్లా ఎక్సైజ్‌శాఖ ద్వారా ఐడి, లిక్కర్ 205 కేసులు నమోదు చేయడం జరిగిందని, 95 మందిని అరెస్ట్ చేశామని, 30,809 లీటర్ల మద్యం, 20 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా అధికారులను మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిర్వహణ, ఐఎంఎఫ్, బిఎంఎఫ్, మోడల్ పోలీస్‌స్టేషన్స్, స్లిప్ యాక్టివిటీస్, పిడబ్ల్యుడి ఓటర్స్, 80 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులందరికీ పోస్టల్ బ్యాలెట్ల పంపిణీకి ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎంసిసి నోడల్ అధికారి సతీష్‌కుమార్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అనిత, హుజూర్‌నగర్ ఆర్వోజగదీశ్వర్‌రెడ్డి, ఏఆర్‌వోలు, ఎక్సైజ్, పోలీస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను పరిశీలించాలి : కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను పరిశీలించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ అన్నారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నల్లగొండ జిల్లా స్థాయి కమిటీ చైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధ్యక్షతన గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మీడియా నోడల్ అధికారి పరిశ్రమలశాఖ జిఎం. కోటేశ్వరరావు, డిపిఆర్‌ఓ పి.శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి, ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ (ఐ అండ్‌బీ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిటీ పనితీరుపై కూలకషంగా చర్చించడం జరిగినది. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం, జారీ చేసిన అనుమతులు తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసిఎంసి కమిటీ క్రమం తప్పకుండా ప్రతిరోజు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. అన్ని ప్రధాన దిన పత్రికలు ప్రతిరోజు పరిశీలిస్తూ ఎన్నికల ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్, ఎన్నికల ప్రవర్తన నియామవళికి భిన్నంగా అభ్యంతరకర రీతిలో ఉండే అంశాలతో కూడిన న్యూస్ గుర్తించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను అనునిత్యం నిర్విరామంగా నిశిత పరిశీలన జరిపాలని, అవసరమైన వాటిని తగి రీతిలో రికార్డు చేయాలని ఆదేశించారు. సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్ వరిధాన్యం కొనుగోలుకు సహకరించాలి: కలెక్టర్ జె.శ్రీనివాస్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** వానాకాలం సీజన్ వరిధాన్యం కొనుగోలుకు సంబందించిన అధికారులు, మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబందించిన అధికారులు, మిల్లర్లు, సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 వానాకాలం ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర తేమశాతం వచ్చే వరకు ఆర పెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు వ్యవసాయశాఖ ఎఈఓలు క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. గన్ని బ్యాగుల కొరకు పౌరసరఫరాల సంస్థ మేనేజర్‌ను, మాయిచ్చరైజ్, వేయింగ్ మిషన్‌లు, టార్పలిన్లు కోసం మార్కెటింగ్ ఏడిని సంప్రదించాలని ఆయన తెలిపారు. మిల్లర్లు ధాన్యం ఇప్పటికే వస్తున్నందున అవసరమైన గోదాములను సిద్దం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని కోరారు. గంటల తరబడి లారీలను వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని



అన్నారు. ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్ చేశాక టార్పలైన్లను కప్పాలని సూచించారు. పెండింగ్ సిఎంఆర్ నిర్దేశిత సమయంలో డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వర్‌రావు, వ్యవసాయశాఖ జెడి శ్రావణ్, డిసిఓ కిరన్‌కుమార్, డిఆర్‌డిఓ కాళిందిని, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు నల్లగొండ, మిర్యాలగూడ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన భరోసా

విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



**సూర్యాపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన భరోసా అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి అన్నారు. గడపగడపకు మ్యానిఫెస్టో పేరుతో సూర్యాపేటలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి, పట్టణంలోని కుడ కుడ రెండవ వార్డు కాలనీలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా సవారి లక్ష్మమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రతాన్ని అమ్మవారికి అందజేశారు. అనంతరం కాలనీ తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అందజేసి చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు సవివరంగా వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ పెద్ద మరణిస్తే పది రోజుల్లోనే ఐదు లక్షలు వచ్చేలా ప్రవేశపెట్టిబోయే కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా అన్నారు. కేసీఆర్ బీమా తో రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరనుందని తెలిపారు. అందరికి సన్నబియ్యం పంపిణీ చేసే అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్ 5,016, దివ్యాంగులకు 6 వేల పెన్షన్ పెంపు, రైతుబందు 16 వేలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్యక్షకు రూ. 15 లక్షలు, సౌభాగ్యలక్ష్మీ రూ. 3 వేలు మహిళలకు జీవనభృతి, గ్యాస్ సిలిండర్, రూ. 400లకే, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, గృహలక్ష్మీ హామీలను ఇంటింటికి ప్రచారం చేసి వివరించామన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో ఇల్లులేని వారు ఉండకూడదనేదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

## సీఎం కేసీఆర్ సభ స్థలాన్ని పరిశీలన చేసిన డీసీపీ రాజేష్‌చంద్ర



**ఆలేరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 29న ఎన్నికల ప్రచార నిమిత్తం ఆలేరు నియోజకవర్గంకు రానున్నారు. పట్టణ కేంద్రంలో స్థానిక సాయి ప్రశాంత్ వెంచర్ ఆవరణంలో నిర్వహించనున్న బారీ బహిరంగ సభలో సీఎం పాల్గొన్నానున్నారు. కావున హెలి ఫ్యాడ్ స్థలాన్ని పరిశీలన చేసి నాయకులకు పలు సూచనలు సూచించారు.

## డిండిలో పోలీసుల కవాతు

డిండి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

డిండి మండలకేంద్రంలో గురువారం పోలీస్ బెటాలియన్, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ కవాతను డిండి ఎస్ఐ దేరంగుల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కవాతను స్థానిక ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

